సంపుటం 12 సంచిక 175

రిజిస్టర్ నం. 48 స్థాపితం 1923

గోలకొండపత్రిక

3-7-1959 హైదరాబాద్ సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డిఎం.ఏ. 4 పేజీలు

శుక్రవారం 7 నయాపైసలు

101043

దేశంలో వ్యభిచార నిర్మూలన కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 2: దేశంలో వ్యభిచార జీవితంనుండి తప్పించబడిన స్త్రీలకు పునరావాసం కల్పించే కార్యక్రమంపై సాంఘిక, నైతిక ఆరోగ్యసమితి సమర్పించిన పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించినట్లు నేడు అధికారికంగా ప్రకటించబడింది. ఈ పథకం క్రింద సమితి ముందుగా యీ సమస్య ఎక్కువ తీవ్రంగాఉన్న బొంబాయి, బీహార్, ఒరిస్సా, మద్రాసు, ఉత్తర ప్రదేశ్‌లలో తన కార్యకలాపాలను కేంద్రీకరిస్తుంది. శిక్షణ గరపబడిన సంఘ సేవకులు ప్రజాభిప్రాయ సమీకరణద్వారా యీ కృషిని నిర్వహిస్తారు.

పోలీసుల దమననీతి: తానుపిళ్ళై ప్రకటన

త్రివేంద్రం, జూలై 2: శాంపనూర్ వద్ద నేటి మధ్యాహ్నం ఆందోళన పరులపై పోలీసులు లాఠీఛార్జి జరిపారు. చాల చోట్ల పాఠశాలలపై రాళ్ళురువ్విన సంఘటనలుకూడ వినవచ్చినవి. మానకాడ్ వద్దకూడ బస్సుల దగ్గర ప్రజలు పికెటింగ్ జరుపుతుండగా పోలీసులు లాఠీఛార్జి జరిపారు. చాల మంది గాయపడినారని విమోచన సమర సమితి పేర్కొన్నది. నేడుకూడ అనేక చోట్ల చాల మంది అరెస్టయినారు. పోలీసులు యింతవరకూ వహించిన వైఖరికాక దారుణమైన దమననీతికి పాల్పడుతున్నట్లు ఆ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుండి వార్తలు వస్తున్నవని పి.ఎస్.పి నాయకుడు శ్రీ పట్టంతానుపిళ్ళై ప్రకటించారు.

నాగార్జునసాగర్‌కుతగినంత కేంద్రసహాయం లభించడంలేదు

ఫలితంగా అనుకొన్న కాలంలో పని పూర్తి కాదట

త్వరలోనే చమురు ధరల తగ్గింపు

దేశంలో పనిచేస్తున్న చమురు కంపెనీలకు కేంద్రం కొన్ని ప్రతిపాదనలు చేసిందని మాలవ్యా

పార్లమెంట్‌వచ్చేసమావేశంలో కొత్త ధరల వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 2

ఇక ఏమాత్రము జాప్యం లేకుండా చమురు ధరల్ని సవరించాలని భారత ప్రభుత్వము ఆతృత పడుతున్నదని గనులు, చమురు శాఖల మంత్రి శ్రీ కె.డి. మాలవ్యా నేడిక్కడ విలేఖరులకు చెప్పారు.

భారత ప్రభుత్వము కొత్త ధరల ఫార్ములాను గురించి భారతదేశంలో పనిచేస్తున్న ప్రయివేట్ చమురు కంపెనీలకు ధరల తగ్గింపుపై కొన్ని ప్రతిపాదనలు చేసింది. వాటిని అమలుజరిపితే ధరలు తగ్గగలవు ప్రస్తుతం భారతదేశంలో నూనెధరలు ప్రపంచంలోని యితర ప్రాంతాలలోని ధరలకంటె చాల ఎక్కువగా ఉన్నవి.

శ్రీ మాలవ్యా యిలా అన్నారు: "పెట్రోలియం ధరల విషయమై ఒక నిర్ణయానికి రావాలని భారత ప్రభుత్వం ఆతృతపడుతున్నది. ఈవిషయమైవ్యక్తిగతంగాసేను మరీతొందరపడుతున్నాను. నూనెకంపెనీఘయీ విషయమైభారతప్రభుత్వంనుండి వచ్చే ప్రతిపాదనల్ని ఆమోదించగలవనిఆశిస్తున్నాను.

దేశంలోని నూనెకంపెనీల లాభాలు మున్నగు అంశాల్ని దర్యాప్తు చేసిన ప్రభుత్వ కాస్టు అకౌంటెంట్ నివేదికపై ఆధారపడి యీ ప్రతిపాదనలుంటాయి. వచ్చే పార్లమెంటు సమావేశం (ఆగస్టు)లో పెట్రోలియం వస్తువుల కొత్త ధరల ఫార్ములాను ప్రకటిస్తాను.

పబ్లిక్ రంగంలో కొత్తగా వెలకొల్పబడిన నూనెకంపెనీ చమురు ధరలు తగ్గడానికి దోహదం చేస్తుందా అని ప్రశ్నించగా "అది మా వాంఛ, దేశం చౌకధరకు పెట్రోలును పొందాలనేది మా కోరిక"అన్నారు.

ఇండియన్ ఆయిల్ కంపెనీ అనబడే యీ కంపెనీ 1960 లో గౌహతిలోని రిఫైనరీ, 1961 లో బారౌనిలోని రిఫైనరీ పని ప్రారంభించేముందే చిన్న ఎత్తున పని ప్రారంభిస్తుందన్నారు.

మనదేశంలో భూగర్భ సర్వేమరపడడానికి పశ్చిమ జర్మనీ అంగీకరించినదని శ్రీ మాలవ్యా అన్నారు.

బిహార్‌లో అంతటా హడ్తాళ్

అమ్మకంపన్నుకు నిరసన

పాట్నా, జులై 2

బిహార్ అమ్మకంపన్ను చట్టం (1958) ప్రకారం బిహార్ అంతటా బహుముఖ అమ్మకం పన్ను విధింపుపట్ల నిరసన సూచకంగా రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ పిలుపునుసరించి నిన్న ఒక్క పాట్నా నగరంలోనే శాక బిహార్ రాష్ట్రం అంతటా అనేక కేంద్రాలలో హడ్తాళ్ జరిగింది.

ఈ హడ్తాళ్ జరిగిన కేంద్రాలన్నింటా అది సంపూర్ణంగా విజయవంతమయినట్లు పి-ఎస్-పి-వర్గాలు తెలియజేస్తున్నాయి.

పాట్నా నగరంలోని గాంధీ సరోవరం సమీపాన పి-ఎస్-పి-ఆధ్వర్యాన గతరాత్రి బహిరంగసభకూడా జరిగింది- కొత్త అమ్మకం పన్ను విషయంలో ప్రభుత్వం వినకపోతేప్రత్యక్ష చర్యకు దిగాలని కన్వీనర్ శ్రీ సూరజ్ నారాయణసింగ్ ప్రసంగిస్తూ అన్నారు.

వరదబాధితులకు భారత వైమానిక దళం సేవ

హెలికోప్టర్ విమానం ద్వారా అవసరవస్తువుల సరఫరా

గౌహతి, జులై 1

భారత విమానదళానికి చెందిన ఒక హెలికోప్టర్ విమానం గౌహతిలోని బోర్జుహోల్ అనేచోటునుంచి కామరూప్ ప్రాంతంలోని వరదబాధితులకు ఆహార పదార్థాలను, మందులను రోజుకు 11 సార్లు చేరవేస్తున్నది. శ్యాక్విడన్ లీడరు యస్-కె-ముఖర్జీ, ఫ్లయిట్ లెఫ్టినెంటు ఎ-యస్-విలియమ్సు వంతులవారీగా ఈ విమానాన్ని నడుపుతున్నారు. పాలపొడి, బిస్కట్లు, చపాతీలను పోలిథీన్ సంచులతో బంగిచేసి ఇళ్ళకప్పులమీద, వరదనీరువల్ల మునిగిపోకుండా వున్నచోట్ల వున్న బాధితులకు సరఫరా చేస్తున్నారు- 2వ హెలికోప్టర్ విమానం కూడా యీరోజునుంచీ ఈ సహాయ కార్యక్రమంలో పాల్గొననున్నది- మునిగిపోయిన ప్రాంతాలలోని బాధితులకు హెచ్చరికలు చేయడానికి ఒకడకోటా విమానం సిద్ధంగావున్నది. బోర్జుహోల్‌లోని ఈ విమానదళానికి శ్యాక్విడన్ లీడర్ యస్ యస్ జన్వాల్ నాయకత్వం వహిస్తున్నారు.

యూనివర్సిటీ సెనేటు ఎన్నికలు

ఉస్మానియా యూనివర్సిటీ సెనేటుకు పట్టభద్రుల నియోజక వర్గమునుండి ఓటుచేయడానికిగాని అభ్యర్థిగా నిలువడానికి గాని పట్టభద్రులందరూ తమపేర్లు నమోదు చేసుకొనే గడువు జులై 15వరకు పెంచబడింది- ఇందుకుసంబంధించిన దరఖాస్తు ఫారాలు 50 నయాపైసలకు యూనివర్సిటీ ప్రెస్‌లో దొరుకుతాయి. రు- 5 నమోదు ఫీజుగా నిర్ణీతమయింది.

ఉక్కు, సిమెంట్ ధరల హెచ్చింపువలన ప్రాజక్టు నిర్మాణవ్యయం పెరుగుదల

ఈఏడు ప్రాజక్టుకు కేంద్రంచే రు. 7కోట్ల మంజూరి

హైదరాబాద్, జూలై 2

1959-60 సంవత్సరానికి భారత ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజక్టుకు రు. 7 కోట్లను మంజూరు చేసినట్లు తెలుస్తున్నది. ఇందులో రు. 380 లక్షలు కాలువ తవ్వకానికీ, రు. 320 లక్షలు డాంనిర్మాణానికీ వినియోగించబడుతాయి

కేంద్రం యీ విధంగా తక్కువ మొత్తాన్ని మంజూరు చేయడంవలన ప్రాజక్టు అమలులో జాప్యం జరుగుతుందనీ, ప్రణాళికఅంచనాల్ని నిర్వహించడం కష్టమౌతుందనీ భావించబడుతున్నది.

సిమెంటు, ఉక్కు ధరలు పెరగడంవలన నిర్మాణఖర్చులు పెరిగినవని ప్రాజక్టు ప్రథమదశ నిర్మాణానికి ముందు అంచనా వేయబడిన మొత్తం రు. 85 కోట్లు రు. 91 కోట్లకు పెరుగుతుందనీ తెలుస్తున్నది.

నిర్మాణప్రణాళిక చురుగ్గాజరుగుతున్నా కేంద్రంనుండి విరివిగా ఆర్థికసహాయం లభించకుంటే యీ పథకం ప్రణాళికాకాలంలో పూర్తికాకపోయే ప్రమాదం ఉన్నదని ప్రాజక్టువర్గాలు భావిస్తున్నవి. (ఎ. ఎస్-ఎస్.)

శాసనసభలో ప్రధాన ప్రతిపక్షం

పత్రికలో వెలువడిన వార్తకు స్పీకర్ ఖండన

హైదరాబాదు, జులై 2

రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇలా వ్రాస్తున్నారు:

"29 జూన్ 1959 వ తేదీన మీ పత్రికలో [గోలకొండ పత్రిక] మీ ప్రతినిధి రాబోవుఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఏర్పడ వలసిన ప్రధాన ప్రతిపక్షమును గూర్చియు, ప్రతిపక్షనాయకుని గూర్చియు నన్ను అడిగినట్లును నేను ఏదో జవాబు చెప్పినట్లును ప్రచురించబడింది, అది నిజముకాదు. మీ ప్రతినిధినిచెప్పి నన్ను ఎవరూ అవసరముఅడగలేదు. నాతో ఇంటర్వ్యూ కావలయునని కోరలేదు. నేను ఏమీ చెప్పియుండలేదు- ఆ విషయములో నేనింతవరకు ఎట్టి అభిప్రాయమునకు రాలేదు. శాసనసభలో అన్ని పక్షములను వినవిధి నేనెట్టి అభిప్రాయములకు రాదలచలేదు. అంతవరకు నేనెవరితోను చర్చించ దలచుకొనలేదు. ఎవరికీ ఇంటర్వ్యూ ఇవ్వదలచలేదు. ఇది చాల ముఖ్యమైన విషయము కనుక దీనిని ప్రచురించవలెనని కోరుతున్నాను"

మునిసిపల్ నియోజక వర్గముల జాబితాలు

హైదరాబాదు, జులై 2

మునిసిపల్ నియోజకవర్గముల జాబితాలు యీ సంవత్సరం విస్తృతంగా సవరింపబడుతున్నట్లు హైదరాబాద్ పురపాలక సంఘం కమీషనర్ ప్రకటిస్తున్నారు. వీటి తయారీకి 1959 మార్చి 1 అర్హత (క్వాలిఫైంగ్) తేదీగా నిర్ణయించబడినది. 1967-68వ సంవత్సరాలలో సవరింపబడిన జాబితాలు ఇందుకు ఉపయోగింపబడతాయి. అవసరమైన చేర్పులు, మార్పులు చేసిన ప్రత్యేక జాబితాలు వీటిలో కలపబడతాయి. ఈ పనులకై నియమించబడిన సిబ్బంది ఇంటింటికీ తిరిగి అవసరమగు సమాచారం సేకరిస్తుంటారు.

కాలట్టి ప్రజలు వారితో సహకరించి సరైన సమాచారాన్ని అందజేసి తాజావైన పరైనవైన జాబితాలు సిద్ధంచేయటంలో తోడ్పడవలెనని కోగడమవుతున్నది.

అహ్మదాబాద్ కాల్పులపై కోత్వాల్ నివేదిక

ఒక్క కేసులో మినహా కాల్పులు సక్రమమేనని వివరణ

బొంబాయి, జూలై 2

1958 ఆగస్టు 12, 13, 14 తేదీలలో అహ్మదాబాద్ లోజరిగిన పోలీస్ కాల్పుల్ని విచారించిన న్యాయమూర్తి ఎస్.వి. కోత్వాల్ కమీషన్ అమూడు రోజులలో పోలీసులుజరిపిన కాల్పులు ఒక కేసులో మినహా సక్రమంగా నేజరిగినవని తన నివేదికలో పేర్కొన్నారు. బొంబాయి ప్రభుత్వం ఆనివేదికలోని అంశాలను చాలవరకూ ఆమోదించినది. కాల్పులు సక్రమం కాదని న్యాయమూర్తి కోత్వాల్ పేర్కొన్న ఒక సంఘటన విషయమై ఆ అధికారిపై డిపార్టుమెంటల్‌గా విచారణ జరపబడింది-

ద్విభాషా బొంబాయి రాష్ట్ర నిర్మాణం జూలై 8, ఆగస్టు 8 న మహాగుజరాత్ జనతా పరిషత్ నాయకులు చేసిన ప్రసంగాలు ప్రజల ఉద్రిక్తచర్యలకు దారితీయడం వలన కాల్పులు జరపవలసివచ్చినట్లు పేర్కొనబడింది.

పెద్ద ఆణువిచ్ఛేదన యంత్రానికి శంకుస్థాపన

లిమంట్, [ఇల్లినాయ్], జూలై 2

ఇక్కడ అర్గాన్ నేషనల్ లేబరేటరీ వద్ద 290 లక్షలడాలర్ల ఖర్చుతో కొత్తగా నిర్మిస్తున్న పవర్ యాక్సిలరేటర్ [ఆణు విచ్ఛేదక యంత్రం] శంకుస్థాపనోత్సవానికి అమెరికా ప్రభుత్వఅధికారులూ, శాస్త్రవేత్తలూ హాజరైనారు- ఈఉత్సవం శనివారం నాడు జరిగింది.

ఈ 1,25,000 లక్షల ఎలెక్ట్రాన్ పార్టికల్ యక్సిలరేటర్ ప్రదార్థ నిర్మాణాన్ని పరిశోధించటానికి ఉపకరిస్తుంది- అమెరికా అణుశక్తి కమిషనుతో చేసుకొన్న కాంట్రాక్టు పరంగా షికాగో విశ్వవిద్యాలయం దీనిని నిర్వహిస్తుంది.

జీరో గ్రేడియంట్ సింక్రోట్రాన్ అని దీనికి పేరుపెట్టారు. ఈ యంత్రం న్యూక్లియర్ టార్గెట్లను బొంబార్డు చేయటానికి చాలా హెచ్చుశక్తి జనింపజేస్తుంది. ప్రాటాన్లను త్రిప్పుతుంది ఇది 2 ముఖ్య కార్యాలకు ఉపయోగపడుతుంది [1] అనేకరకాల ఉప అణు కణాలకు ఆధారంగా పనిచేస్తుంది. [2] ఈ కణాల మౌలిక దర్శాలను పరిశీలించటానికి సాధనంగా ఉపయోగపడుతుంది

బకింగ్‌హాం కాలువ పథకం అమలు

రు. 5 లక్షలతో రాష్ట్ర ప్రభుత్వంచే రెండు డ్రెడ్జర్ల కొనుగోలు

హైదరాబాద్, జులై 2

బకింగ్‌హాం కాలువ పథకాన్ని అమలుజరపడానికి రు. 5 లక్షల ఖర్చుతో రెండు డ్రెడ్జర్లను రాష్ట్ర ప్రభుత్వం కొన్నది

తుంగభద్రవర్క్షాపు నిర్వహణకు కార్పొరేషన్

పాకిస్తాన్‌లోగవర్నర్ల సలహా సంఘాలు

కరాచీ, జులై 2

పశ్చిమపాకిస్తాన్, తూర్పుపాకిస్తాన్ గవర్నర్లకు త్వరలో అధికారులు, అనధికారులతోకూడినసలహాసంఘాలు ఏర్పాటవుతాయి.

నిన్న ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన గవర్నర్ల సమావేశంలో యీనిర్ణయం తైలొనబడింది యూనియన్ పంచాయతుల పద్ధతి ఆధారంగా యిది ప్రాతిపదిక ప్రజాస్వామ్యానికి మార్గం తీయడంవంటిదని వ్యాఖ్యానించబడుతున్నది.

ఈ నిర్ణయం ప్రకారం ఏర్పాటుకాగల సలహా సంఘాలలోకి పట్టణాల్లోని యూనియన్ పంచాయతుల నుండి, రాష్ట్రప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వారినుండి ఎన్నుకోడం జరుగుతుంది.

....—

ఆర్థిక, ప్రణాళికల శాఖామంత్రి శ్రీ కె-బ్రహ్మానందరెడ్డి 1959 జూలై 4వ తేదీ ఉ. 9 గంటలకు నాగార్జున సాగర్ అనకట్ట స్థలానికి బయలుదేరుతారు. గుంటూరు, కారంపుడి, జులకల్లు, జగ్గాపురం, మురికిపుడి, బిజ్జేపల్లి, అనంతవరం, తూబాడు, చిరుమామిళ్ల, నర్సారావుపేట, ఈపురుపాలెం, బాపట్ల తాలూకా- సిద్దమర్రు- గుంటూరు తాలూకా విజయవాడలకు కూడా వెళ్ళి జూలై 8వ తేదీ మధ్యాహ్నం 12 30 గంటలకు వారు హైదరాబాదు చేరుతారు

ఉద్రిక్తవాతావరణం సృష్టించే సంకల్పం

కేరళ కాంగ్రెసు నాయకులకు, పార్లమెంటరీ బోర్డుకూ ఉన్నదని శ్రీ నంబూద్రిపాద్ భావం

ఆవిధంగా కేంద్ర జోక్యానికి మార్గాన్ని కల్పిస్తున్నారు

త్రివేండం, జూలై 2

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ- ఎం- ఎస్- నంబూద్రిపాద్ కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పనంపల్లి గోవింద మీనన్‌లు చేసిన ప్రకటన, కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ "యిక్కడ అస్థిర పరిస్థితిని కావాలని సృష్టించి, ఆ సాకుతో కేంద్ర ప్రభుత్వం జోక్యం కల్గించుకొనేటట్లు చూడడానికి" వారు ప్రయత్నిస్తున్నట్లు స్పష్టపడుతున్నదన్నారు-

ఢిల్లీనుండి తిరిగివచ్చిన తరువాత శ్రీ శంకర్ శ్రీ మీనన్‌లు నిన్న ఒక ప్రకటనలో యిలా అన్నట్లు చెప్పబడుతున్నది. "పోలీసులు మనల్ని కొట్టి చంపడానికి ఒత్తిడి చేయబడుతున్నారు. వారికి విముక్తి త్వరలోనే లభిస్తుంది మన ఉద్యోగులు కమ్యూనిస్టుల చెప్పుచేతలలో సిగ్గుతో పనిచేస్తున్నారు. వారికికూడ త్వరలో విముక్తి లభిస్తుంది"

శ్రీ శంకర్, మీనన్ రాజ్యాంగలు ములోని 356 క్లాజును ప్రస్తావించి దానికింద కేంద్ర ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులలో జోక్యం కలిగించుకొని రాష్ట్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి కొత్త ఎన్నికలు జరపవచ్చునంటున్నారని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. "కాని యిక్కడి పరిస్థితి శ్రీ శంకర్ మీనన్‌లు భావించినట్లు కేంద్రతో వ్యాపిక బహుళ నాభావం లేదని నా భావం. బహుళ నాభావం తప్పయి, వారి భావమే సరియైనదనుకొందాము. అయినా వారు ప్రభుత్వం పనిచేస్తుండగా రాజ్యాంగ బద్ధంగా కేంద్రము రాష్ట్ర ప్రభుత్వాన్ని తొలగించకుండానే ప్రభుత్వోద్యోగులు తత్వత్వ ఉత్తర్వులను ధిక్కరించాలని వారు బహిరంగంగా రెచ్చగొట్టడం సరియైన చర్యయేనా? తెలుసుకోగోరుతున్నాను" అని నంబూద్రిపాద్ అన్నారు-

శ్రీ శంకర్, మీనన్‌గారల ప్రకటనను భారత జాతీయ కాంగ్రెసు నాయకుల దృష్టికి తేవాలని తాను భావిస్తున్నట్లు నంబూద్రిపాద్ వివరించారు.

కేరళలో కేంద్రం జోక్యం కలిగించుకోవచ్చు

గోవిందన్ నాయర్ సూచన

న్యూఢిల్లీ, జూలై 2: కేరళ-కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రస్తుతం కేరళలో సాధారణ ఎన్నికలు జరిగితే తమ పార్టీ గత ఎన్నికలలో కంటె ఎక్కువ ఓట్లను తెచ్చుకోగలదన్నారు- అయితే శాసనసభలో మెజార్టీ లభిస్తుందో లేదో చెప్పలేనన్నారు.

త్వరలో కేరళలో కేంద్రం జోక్యం కలిగించుకొనే సూచన తనకు కనిపిస్తున్నదనిఅయనవన్నారు. కేంద్రం జోక్యం కలిగించుకోవచ్చునే దెదిరింపు కేరళలో ఆందోళనకు కాంగ్రెసు అధిష్ఠాన వర్గ ప్రోత్సాహం లేకుండా ఉంటే అక్కడి పరిస్థితిని కేరళ ప్రభుత్వం ఎదుర్కొనగలదనే విశ్వాసం తనకున్నదని శ్రీ నాయర్ అన్నారు.

కొత్తఎన్నికలు జరగాలనే కాంగ్రెసు ప్రతిపాదన

ప్రజాస్వామ్యంలో నమ్మకంఉన్న వారు వ్యతిరేకించాలని గుప్త

మద్రాసు, జులై 2: భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీ భూపేశ్‌గుప్త (ఎం పి) త్రివేండంలో జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొనివచ్చి ఒక ఇంటర్వ్యూలో కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు కేరళలో మళ్ళీ ఎన్నికలు జరగాలనడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై నమ్మకమున్న "సరిగా ఆలోచించేవారంతా" ఆ ప్రతిపాదనను వ్యతిరేకించాలని శ్రీ గుప్త కోరారు. కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వంపై పరోక్షంగా కాంగ్రెసుఅధిష్ఠానవర్గం అధికారాన్ని చెలాయించబోవడానికి యిది ఉదాహరణ. ఆశేష ప్రజానీకం, శాసనసభలోని మెజార్టీ సభ్యులు బలపర్చినంత కాలం అధికారంలోఉండేహక్కు అక్కడికమ్యూనిస్టుప్రభుత్వానికిఉన్నది ప్రభుత్వానికి ప్రజలు ఎదురు తిరిగారనే ప్రచారం సరికాదనీ, నిజానికి ప్రజలు-ముఖ్యంగా బీదప్రజలు- ప్రభుత్వాన్ని మరింతగా బలపరుస్తున్నారనీ ఆయనన్నారు.

సోషలిస్టుల వైఖరి

ఎర్నాకులం, జూలై 2: కేరళసోషలిస్టుపార్టీ(లోహియావర్గం) అధ్యక్షుడు పాల్‌కున్నిల్ నేడొక ప్రకటనచేస్తూ కేరళ కమ్యూనిస్టుపరిపాలనకు స్వస్తి చెప్పాలనే శ్రీ మన్నాత్ పద్మనాభన్ విమోచనోద్యమంతోగాని, కాంగ్రెసు ప్రజాసోషలిస్టు, ముస్లింలీగ్‌ల ప్రతికూల చర్యతోగాని సోషలిస్టు పార్టీకి ఎట్టి సంబంధమూ లేదన్నారు.

ధరలు, నిరుద్యోగం పెరుగుదల దృష్ట్యా ఆహార పరిస్థితి విషమించిన పరిస్థితిని కమ్యూనిస్టు మంత్రివర్గం దృష్టికి తేవడానికే నిన్నటినుండి సోషలిస్టు పార్టీ ఉద్యమాన్ని ప్రారంభించినదన్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల పికెటింగ్ వరకూ తమ ఆందోళన పరిమితమై ఉంటుందన్నారు.

జూలై 17-18 తేదీలలో హైదరాబాద్‌లో సమావేశ మౌతున్న సోషలిస్టు పార్టీ జాతీయ కమిటీ కేరళలోని యిటీవలి పరిణామాల దృష్ట్యా అనుసరించ వలసిన విధానాన్ని రూపొందిస్తుంది.

ఉత్తర ప్రత్యుత్తరాలు

త్రివేండం జూలై 2: విద్యాచట్టంపై చర్చించడానికి రావలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ పంపిన ఆహ్వానాన్ని కేరళ ప్రయివేటు పాఠశాల మేనేజర్ల సంఘ అధ్యక్షుడు శ్రీ కె. వి. ఓ. అబ్రహాం నిరాకరించారు. అట్టివర్చలుజరపడానికి కావలసిన వాతావరణంలేదనిశ్రీ అబ్రహాం పేర్కొన్నారు-

నేడు చర్చలు జరపడానికి ముఖ్యమంత్రి ఆయనను ఆహ్వానించారు. విద్యాచట్టంలోని విహారాంశమైన 11 వ సెక్షన్‌ను సస్పెండ్ చేయడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని శ్రీ నంబూద్రిపాద్ తన లేఖలో పేర్కొన్నారు. విమోచన సమర సమితి కార్యాలయం వీరి ఉత్తర ప్రత్యుత్తరాలను నేడు పత్రికలకు విడుదల చేసింది.

జులై 27న మైసూరుకు ప్రధాని నెహ్రూ రాక

న్యూఢిల్లీ, జులై 2

ఈనెల 23న మైసూరులో ప్రారంభము కానున్న కమ్యూనిటి డెవలప్‌మెంట్ సభలకు ప్రధాని నెహ్రూ గూడా హాజరు కాగలరని తెలుస్తున్నది. ప్రధాని నెహ్రూ మైసూరుకు జులై 27 న వస్తారు జులై 28 29 తేదీలలో మైసూరులోజరిగే రాష్ట్రాల సహకారశాఖా మంత్రుల సమావేశంలో గూడా ప్రధాని పాల్గొనగలరు-

.....

మద్రాస్ గవర్నర్ భూరివిరాళం

మద్రాసు, జులై 2

మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురామ్ మెధీ అస్సాం వరదబాధితుల సహాయానికై మూడువేల రూపాయలను విరాళంగా పంపారు.

దేశంలో సిగరెట్ల ప్రమాణాల నిర్ణయం

ముసాయిదా ప్రతిపాదనల్ని విదేశాలలోని వారికి కూడ పంపాలని పొగాకు కమిటీ నిర్ణయం

హైదరాబాద్, జులై 2

భారత ప్రమాణాల సంస్థకు చెందిన పొగాకుఉత్పత్తుల కమిటీ (వ్యవసాయ మరియు ఆహార ఉత్పత్తుల డివిజన్ కౌన్సిల్) నేడిక్కడ సమావేశమై సిగరెట్లు, పొగాకు మిశ్రమం ప్రమాణాలకు సంబంధించిన ముసాయిదా ప్రతిపాదనల్ని భారత దేశంలోనూ విదేశాలలోనూ ఉన్న సరిశ్రమపట్ల శ్రద్ధ గలవారికిపంపి వారి అభిప్రాయాల్ని పొందాలని నిర్ణయించినది.

ఆ అభిప్రాయాలు చేరిన తరువాత వచ్చేసమావేశంలో సిగరెట్లు, పొగాకు మిశ్రమానికి ప్రమాణాలు రూపొందించబడుతాయి.

కమిటీ అధ్యక్షుడు డా॥ ఎం ఎస్. పటేల్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. అనేకవిశాల దేశ ఆర్థిక వ్యవస్థలో పొగాకు ముఖ్య పాత్రను వహించినదని ఆయనన్నారు- హుక్కా, నమిలేపొగాకు, నళ్ళము విషయమైకూడ ప్రమాణాలు నిర్ణయించ బడాలని ఆయనన్నారు ప్రపంచంలో ఎక్కువ పొగాకును ఉత్పత్తిచేసే దేశాలలో భారతదేశం మూడవది. పొగాకు పరిశ్రమవలన కేంద్ర లొక్కసానికి ఎక్సయిజు ఆదాయంగా రు. 50 కోట్లు వస్తున్నది. రు- 16 కోట్ల వరకూ విదేశీ మారకం లభిస్తున్నది అదేగాక యీ పరిశ్రమ అనేక లక్షలమందికి పని కల్పిస్తున్నది.

ప్రస్తుతం దేశంలో 16 పొగాకు ఫ్యాక్టరీలున్నవని, 1958 లో 29 8 బిలియన్ సిగరెట్లు ఉత్పత్తి అయినవని ఆయనన్నారు.

పాక్ రక్షణమంత్రాంగం

తొమ్మిదిమంది అధికారుల రిటైర్‌మెంటు

కరాచీ, జులై 2

రక్షణ మంత్రాంగంలోని 9 మంది సివిలియన్ అధికారులను అసమర్థత కారణంపై రిటయిర్ అవవలసిందిగా ప్రెసిడెంట్ అయూబుఖాన్ గతరాత్రి ఉత్తర్వులిచ్చారు. ఈ ఆఫీసర్లలో ఇంజనీర్‌లు, ఎయిరోడ్రోంఆఫీసర్లు మెటాలొ లాజిస్టులు కలరు.

.....

మద్యనిషేధ నేరంక్రింద 10 మంది అరెస్టు

బాపట్ల తాలూకా గ్రామంలో

గుంటూరు, జులై 2

బాపట్ల తాలూకాలోని వల్లూరుపాలెం గ్రామంలో రహస్యంగా సారాయి తయారు చేస్తున్న పేరానికయి మద్యనిషేధ శాఖవారు పదిమందిని అరెస్టుచేశారు.

హైదరాబాద్‌నుండి వచ్చిన మద్యనిషేధశాఖ రహస్య పోలీసు దళం వారు నిన్న యీ గ్రామంమీద దాడిచేసి 600 గ్యాలన్ల కాచుసారాను, 20 గ్యాలన్‌ల దొంగ అరకును స్వాధీనం చేసుకున్నారు-

కరాచీలో తుఫాను, వర్షం

ఒకని మృతి, అంగుళపు గాయాలు

కరాచీ, జులై 2

కరాచీలో నిన్న కురిసిన అధికవర్షములు మరియు తుఫానువలన ఒకరు చనిపోయారు. దాదాపు ఆరుగురికి గాయాలు తగిలాయి. అంగుళ వ్యాసం కురిసింది- పలు రోడ్లపై విద్యుచ్ఛక్తి సరఫరా నిలిచిపోయింది. వరదలవల్ల ట్రాఫిక్‌కు అవరోధం యేర్పడింది. టెలిఫోన్ లయిన్స్ చెడిపోయాయి.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ క్షేమ జీవితాన్ని సంపాదించుకొనుటకు నేడే ప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టరు గారు క్షేమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చునుత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశము వల్ల లాభం పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్
వాంపల్లిచమన్ పబ్లిక్ గార్డెన్ రోడ్
హైదరాబాద్.

అద్భుతమయిన 6 వ సంయుక్త వారము

సుబోధ్ ముఖర్జి వారి

మాయ జేరే

DIRECTED BY SUBODH MUKERJI
MUSIC SHANKER-JAIKISHAN

శా॥ దేవానంద్, మాలాసిన్హా, అభిభట్టాచార్య, ప్రాణోతిఘోష్.

ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 9-30, 6-30, 9-30 గం॥

ప్యాలెస్‌లో అదివారము 4 ఆటలు :- 12-30, 3-30, 6-30, 9-30 గం॥

ఎడ్వర్డ్ పిక్చర్స్ విడుదల. (U Rupix)

విశాఖి సం॥ శ్రేష్ఠ బ॥ త్రయోదశి తె. 4-15 రోహిణి రా 3-2 పా 6.6 ము; 7.53 వరకు (దాశరథి పంచాంగము 12-4-1881) ప్రమాదకరము త్రిపుష్కరదానము

భగవత్కృప

"వట్టి నిరుపయోగమగు విద్యావిధానములో క్రమ్గుచున్నను, విద్యార్థులలో కనపించు తీవ్ర ఆకాంక్షను చూచినచో మన దేశము పైయికను భగవంతుడు కృప గలిగియున్నాడని తెలియుచున్నది. పరమేశ్వరుడు మన దేశములో అహింసాత్మక విప్లవ మొనరించగోరుచున్నాడు. ఇంతకంటే వేరుగ ప్రత్యుత్తరము ఏదియు కనుపించదు."

--వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 32841

1959 జూలై 3 శుక్రవారము

అనారోగ్య నిర్మూలనము

మన దేశములో అనారోగ్యమును నిర్మూలించుట కొరకు పెద్ద యెత్తున యేర్పాటులు జరుగవలెనని ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద బోర్డు అధ్యక్షులైన డాక్టర్ లక్ష్మీపతిగారు ఉద్ఘాటించినారు. ఇందుకొరకు గ్రామ ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పవలెననియు, వేయిమంది ప్రజలుగల ప్రాంతానికి ఒక ఆరోగ్య కేంద్రము యేర్పాటు కావలెననియు డాక్టర్ గారు సూచించినారు. ఈ ఆరోగ్య కేంద్రాల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వము సుముఖత్వము గానున్నదనిడాక్టర్ గారు యీ సందర్భమున చేసిన ప్రకటన గమనించదగియున్నది. ఇందుకొరకు గ్రామ వైద్యుల సహకారమును పూర్తిగా తీసికొనవలసియుండునని కూడ వారు యీ సందర్భమున తెలియజేసినారు.

మన దేశములో ప్రజలను పీల్చి పిప్పిజేయుచున్న సమస్యలలో దరిద్రము, అనారోగ్యము, అజ్ఞానము ముఖ్యమైనవి. ఈనాడు యీ మూడు సమస్యలను పరిష్కరించుట మన దేశాభివృద్ధి ప్రణాళికల ముఖ్య ఆశయమైయున్నది. కొన్ని శతాబ్దాలనుండి భారతీయులు యీ మూడు క్లిష్ట సమస్యలకు గురియై, క్షోభించుచున్నారు. వీనిని సంతృప్తికరముగా పరిష్కరించుటమీద మన దేశాభ్యుదయము ఆధారపడియున్నది. కొంచెము సూక్ష్మముగా ఆలోచించినచో, యీ మూడు సమస్యలు భిన్నమైనవి గావనియు, వీనిలో ఒకదానిని మరొకదానినుంచి విడదీయుటకు వీలు లేదనియు వెల్లడి కాగలదు. అందుచేత యీ సమస్యలను విడిగా పరిశీలించుటకు వీలు లేదని చెప్పవచ్చును. దరిద్రమే అనారోగ్యమునకు, అజ్ఞానమునకు ముఖ్య కారణము.

మన దేశములో అధిక ప్రజలు పల్లెటూళ్ళలో నివసించుచున్నారు. ఒక్కసారి యీ పల్లెటూళ్ళ పరిస్థితిని గమనించినప్పుడు వానిని పరిశుభ్రము చేయవలసిన అవశ్యకత యెంతయో గలదని స్పష్టము కాగలదు. మన పల్లెటూళ్ళలోని గుడిసెలు, వీధులు మిక్కిలి అపరిశుభ్రముగానుండి, అనేక వ్యాధులకు కారణభూతమగుచున్నవి; గ్రామ ఆరోగ్యమునుగూర్చి శ్రద్ధ తీసికొనువ్యవస్థ లేదని చెప్పినచో అతిశయోక్తి కాజాలదు. వైద్య సౌకర్యాలు గ్రామాలకు బొత్తిగా లేవని చెప్పినచో సత్యమునకు తలవంపులు కలుగజాలవు. ఇటువంటి పరిస్థితి అనారోగ్యము వ్యాపించుటకు మిక్కిలి ఉపయోగకరమైనది. ఇందుకు తోడుగా పుష్టికరమైన ఆహారము, ఆరోగ్యవంతమైన నివాసము, అవసరమైన ఆచ్ఛాదనము లేకపోవుటచేత ప్రజలు బహువిధాలైన రోగాలకు గురియగుట జరుగుచున్నది. కావున యీ రోగాలకు కారణాలైన యీ సమస్యలను పరిష్కరించుట అత్యంత ఆవశ్యకమైయున్నది.

మన దేశములో ప్రతి సంవత్సరము వివిధ రోగాలవలన జనులు అసంఖ్యాకముగా మరణించుచున్నారు. ప్రసూతి మరణాలు, బాలింత మరణాలు, శిశు మరణాలు మన దేశములో చాల యెక్కువ సంఖ్యలో జరుగుచున్నవి. ఇతర దేశాలతో పోల్చినప్పుడు యీ విషయములో మనము యెంత వెనుకబడియున్నామో వెల్లడి కాగలదు. మలేరియా, ప్లేగు, కలరా మొదలైన రోగాలు ప్రతి సంవత్సరము అసంఖ్యాక ప్రజల ప్రాణాలను బలిగొనుచున్నవి. అభివృద్ధిచెందిన దేశాలలో యీనాడు యీ రోగాలు చాలమట్టుకు నివారింపబడినవని చెప్పవచ్చును. మన దేశములో కూడ తగు ప్రయత్నాలు గావించినచో యీ రోగాలను, యీ మరణాలను చాలమట్టుకు తగ్గించగల అవకాశాలు కలవు. క్షయ,కుష్ఠు మొదలైన వ్యాధులు మన దేశములో చాల యెక్కువగా గోచరించుచున్నవి. క్షయ వ్యాధి నివారణకై పెద్ద యెత్తున యీనాడు కృషి జరుగుచున్నది. కుష్ఠు రోగులు సమాజములో స్వేచ్ఛగా విహరించుట మనకు గోచరించుచున్నది. ఇది అత్యంత ప్రమాదకరమైనది. ఈ విధముగా యీ వ్యాధులను నిర్మూలించుటకును, నివారించుటకును మన దేశములో గట్టి కృషి జరుగవలసియున్నది.

కేరళలో పరిపాలన స్తంభించి పోయింది

ఏ చర్యగానీ సత్వరం గైకొనాలనీ, ఇన్నాళ్ల పరిపాలన గురించి విచారణ సంఘం ఏర్పర్చాలని శ్రీ మెహతా

మద్రాసు, జులై 2

"కేరళలో కమ్యూనిస్టు పరిపాలన ముగియడం ఇన్ రోజుల్లో పని- ఇప్పటికే రాష్ట్రమంతటా ఉద్ధృతంగా సాగుతున్న ఉద్యమ మూలంగా యావత్తు ప్రజల ప్రతికూల్యమూలంగా కేరళ ప్రభుత్వ వ్యవహారమంతా స్తంభించిపోయింది- ఈ పరిస్థితుల్లో కేరళ ప్రభుత్వం ఎంత త్వరగా పతనమైతే అంతగా ప్రజలకు లాభం చేకూరగలదు" అని పి.ఎస్.పి. నాయకుడు శ్రీ అశోక మెహతా [ఎం-పి] నేడు మద్రాసులో విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు-

కేరళలో అధ్యక్షపాలన ఏర్పాటు జరగకపోతే తరువాత ప్రత్యామ్నాయ మార్గం ప్రజాబలంలేదనీ ప్రజల అభిమానంలేదనీ కారణంగా కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని గవర్నర్ బర్తరఫ్ చేయడమే అని శ్రీ మెహతా అన్నారు- అప్పుడు గవర్నర్ మంత్రివర్గం ఏర్పరచాల్సిందిగా ప్రతిపక్షనాయకుని ఆహ్వానించాలి- ఆ కొత్త మంత్రివర్గం మొట్టమొదటగా అసెంబ్లీని రద్దుపరచి కొత్తగా ఎన్నికలు జరిపించాలని గవర్నరుకు సలహా ఇవ్వాలి- ఏ చర్యనీసుకున్నప్పటికీ తొందరలో తీసుకోవాలని శ్రీ మెహతా పేర్కొన్నారు-

కేరళ కమ్యూనిస్టులు అధికారంలో వచ్చినప్పటినుండీ అక్కడ తమకు అనుకూలంగా ఉండేందుకుగాను ఓటర్ల పట్టికల్లో చాలా మోసం జరుపబడిందని కూడా శ్రీ మెహతా అన్నారు- కాబట్టి కొత్త ఎన్నికలు జరిగేముందు తీవ్రంగా పాత ఓటర్ల జాబితాలన్నీ పరిశీలింపబడి సవరింపబడాలని శ్రీ మెహతా కోరారు-

కేరళలో గత 26 నెలలనుండీ జరిగిన పరిపాలన విషయమై విచారణ జరిపించేందుకు రాష్ట్రపతి ఒక కమిటీనికూడా నియమించాలనీ వీలైతే అటార్నీ జనరల్‌ను ఆకమిటీ అధ్యక్షుడుగా ఉంచాలనీ శ్రీ అశోక మెహతా సూచించారు అప్పుడు కమ్యూనిస్టులు తమ పరిపాలనా కాలంలో జరిపించిన అకృత్యాలు బయటపడగలవని ఆయన అన్నారు-

---

శ్రీకాకుళం జిల్లా విద్యార్థుల శ్రమదానం

శ్రీకాకుళం, జులై 2

శ్రీకాకుళం జిల్లా హైస్కూళ్ళ విద్యార్థులు జూన్ నెలారంభం నుండి పనిచేసి 3 ఫర్లాంగుల మట్టిరోడ్డు నుండి 21 అడుగుల వెడల్పువరకేసిరి- నరసన్నపేట, హిరమండలం, లక్ష్మీనర్సుపేట, లెక్కలి, జలుమూరు, కొరసవాడ, శ్రీకాకుళం కాలేజీ, బుడితి నుండి మొత్తం 55 విద్యార్థులు, 5 ఆఫీసర్లు కలసి ఈ శ్రమదానముచేసిరి- వీరు 10 కంపోస్టు గోతులు త్రవ్విరి- 3 మరుగుదొడ్డు పెంటలు కప్పిరి- హైస్కూలు ఆటస్థలమునకు పెద్దగట్టు ఎత్తిరి- ఒక చెరువులోని గర్భనుండలి మన్నుతీసి లోతుచేసి, ఆ మట్టితోరోడ్డు వేసిరి- గ్రామస్థులు మనుష్యులను, బండ్లను, కొంత ధనమునుగూడ ఇచ్చి తోడ్పడిరి-

ప్రేక్షక దినము జూన్ 23వ తేదిన జిల్లా గిల్డు సర్వీసు కార్యదర్శి, శ్రీ బలిజేపల్లి ఆంజనీశాస్త్రి అధ్యక్షతన జరిగింది-

ఢిల్లీనుండివచ్చిన సర్టిఫికేట్లు విద్యార్థుల కొసంగబడెను- వినోద కార్యక్రమం, విందు జరిగినవి-

రష్యాలోకూడా నా రెడ్ టేపిజం!

నికిటా క్రుశ్చేవ్ ప్రసంగంలో వెల్లడి

మాస్కో, జులై 2

'సోవియటు యూనియన్‌లో టెక్నలాజికల్ ప్రగతి విజయవంతంగా సాగకపోవడానికి ఒకే ఒక అవరోధం రెడ్ టేపిజం, అని సోవియటు ప్రధాని నికిటా క్రుశ్చేవ్ అన్నాడు- రష్యా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సమావేశంలో మాట్లాడుతూ క్రుశ్చేవ్ కొందరుబ్యూరాక్రాట్లు ఇంకాతాము పాతవిధానాలకే అంటిపెట్టుకొని ఉంటున్నారన్నాడు-

క్రుశ్చేవ్ జరిపించిన యీ ప్రసంగం మాస్కోవార్తా పత్రికలలో నేడు ప్రకటింపబడింది- ఉపన్యాసం సోమవారం చేయబడింది-

పోషక ఆహారం ఉత్పత్తి

అధికంగా చేపట్టాలని

కేంద్ర వ్యవసాయ మంత్రి

న్యూఢిల్లీ, జులై 2

వేలాది ప్రజలకు ఆహారాన్ని సమకూర్చేందుకు ఏర్పరచబడిన సంఘ సలహా కమిటీ యిక్కడ సమావేశమై పోషకాహారాన్ని పెద్దపెట్టున ఉత్పత్తి చేయాలన్న నిర్ణయాన్ని తీసుకొన్నది ఈ సమావేశానికి ప్రొఫెసర్ ఎం.ఎస్. థాకర్ అధ్యక్షతవహించారు. కేంద్ర వ్యవసాయమంత్రి, ఈసంఘఅధ్యక్షుడు అయిన డా॥ పంజాబ్‌రావుదేశ్ ఖ్ దీని కార్యదర్శి డా॥ రాధాకృష్ణానందుకు ఒక లేఖనువ్రాస్తూ ఈ పోషకాహారాన్ని అధికంగా ఉత్పత్తిచేసి నిశ్చయపు ఏర్పాటు కల్పించాలన్నారు.

పాకిస్తాన్ నుంచి దిగుమతులకు ఓపెన్ జనరల్ లైసెన్సు

కొత్తఢిల్లీ, జులై 2

పాకిస్తానునుంచి సరుకులదిగుమతికి ఓపెన్ జనరల్ లైసెన్సు గడువును 1959 సెప్టెంబరు 30 వరకూ పొడిగించారని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ లైసెన్సుకింద పేర్కొన్న సరుకులివి:-

పశ్చిమ్యేకంగా పేర్కొనని చేపలూ, ఉప్పుచేపలూ, ముడివిగానీ, ఉప్పులో ఊరవేసినవిగానీ చర్మాలూ, తోళ్ళూ.

కామన్‌వెల్తు విద్యా మహాసభ

శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్ నాయకత్వాన భారతప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, జులై 2

ఆక్సుఫర్డులో యీనెల 15 నుండి 29 వరకు జరుగనున్న కామన్‌వెల్తు విద్యామహాసభకు మద్రాసువిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ నాయకత్వంలో అయిదుగురు సభ్యుల ప్రతినిధి వర్గం వెళ్లగలదు విదేశ వ్యవహారాల మంత్రాంగంవిడుదలచేసినపత్రికా ప్రకటనమేరకు కేంద్ర విద్యామంత్రాంగ కార్యదర్శి కె.జి- సయిదీన్, ప్రొఫెసర్ ఎం.ఎస్- థాకర్, శాస్త్రీయ పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రాంగ కార్యదర్శి యీ ప్రతినిధి వర్గంలో ఉండగలరు.

మధ్యతరగతి ప్రజల నాయకత్వ సమస్య

సమాజ వికాస కేంద్ర పరిశోధనా, శిక్షణసంస్థ సమావేశంలో శ్రీ దేశ్ ప్రసంగం

న్యూఢిల్లీ, జులై 2

దేశంలోని ఒకవర్గంప్రజలు మరొక వర్గం దయాదాక్షిణ్యాలపైఆధారపడి జీవించనవసరంలేకుండా, అన్నివర్గాల ప్రజలను ఏకజాతిగాసుసంఘటితపరచడానికి మధ్యతరగతి ప్రజల నాయకత్వాన్ని సిద్ధించేయడమే ఈ నాడు దేశం ఎదుర్కొంటున్న ముఖ్యసమస్య అని కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రి శ్రీ యస్. కె. దే ముస్సూరీలోని సమాజ వికాస వ్యవహారాల కేంద్ర పరిశోధనాసంస్థలో అర్థపునశ్చరణ కోర్సులో శిక్షణ పొందిన వారి సమావేశంలో వెల్లడించారు వారు శిక్షణ ముగించుకుని స్వరాష్ట్రాలకు తిరిగివెళ్ళనున్నారు- వారిలో 5 గురు పార్లమెంటు సభ్యులూ, 10 మంది రాష్ట్ర శాసనసభ్యులూ, అనేక మంది పాలక వ్యవహారాల సీనియర్ ఉద్యోగులూ వున్నారు- అధికారుల యొక్క క్రమశిక్షణతో కూడినదృక్పథాన్నీ, అనధికారుల భావోద్వేగాన్నీ విశాల దృక్పథాన్ని సమీకరించడానికి ఈ కేంద్ర సంస్థ విశేషంగా తోడ్పడుతున్నదనీ, యీ కారణంగా యీసంస్థ పై సమస్యను పరిష్కరించడానికి కృషి చేయగలదనీ శ్రీ దే చెప్పారు- ప్రజాస్వామ్యం మనుగడ, సార్థకతలకు ప్రజలలోయిమిడివున్న శక్తిసామర్థ్యాలను ప్రతిబింబింపచేసే క్రింది స్థాయి ప్రజల ప్రతినిధుల కృషి ప్రధానమనీ ప్రజలు అజ్ఞానులూ, అవినీతిపరులూ అయితే వారి నాయకత్వం కూడా అదే విధంగా వుంటుందనీ ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరిచి దానికనుగుణముగా వ్యవహరించడమే నాయకత్వమన్నమాట యొక్క నిర్వచనమనీ శ్రీ దే అన్నారు-

గ్రామ ప్రజలు నగరాలకు, పట్టణాలకుతరలిపోవడంవల్ల, అధికారమంతా ఢిల్లీలోనూ, రాష్ట్రరాజధానుల్లోనూ కేంద్రీకృతం కావడంవల్లా ఈ సమస్య మరింత తీవ్రమైనదనీ, దీనినికట్టడానికి గ్రామ ప్రాంతాలలో పరిశ్రమలనూ, కళాశాలలను, సాంకేతిక సంస్థలను హెచ్చుసంఖ్యలో నెలకొల్పాలనితలపెట్టబడినదనీ, ప్రజానీకపమీకరణకు మౌంటు అబూ సమావేశం నిర్ణయానుసారం అనేకరాష్ట్రప్రభుత్వాలు గ్రామాల స్థాయిలో పంచాయతీ సమితులను, జిల్లాల స్థాయిలో జిల్లా పరిషత్తులను నెలకొల్పినవనీ, మిగిలినవి స్థాయిలు కూడా త్వరలో వాటిని అనుసరించగలవనీ ఆయన పేర్కొన్నారు-

గ్రామస్థాయిలో అభివృద్ధి ప్రణాళికల రచన, నిర్వహణ బాధ్యతలు పంచాయితీలే అమలు చేయడానికి పంచాయితీల సభ్యులకూ, వాటి సహాయసంస్థల సభ్యులకూ శిక్షణ అవసరమనీ, అదే విధంగా గ్రామ సహకార సంఘాలు కూడ శిక్షణ పొందిన సభ్యులు,కార్యకర్తలమీదనే ఆధారపడి వున్నాయనీ, పంచాయతీలు, సహకార సంఘాల కార్యదర్శులకు సంస్థలద్వారా శిక్షణ యిస్తున్నందున, సభ్యులకు గ్రామాలలో స్వల్పకాలిక శిక్షణ శిబిరాలను ఏర్పర్చి శిక్షణ గరపాలని శ్రీ దే సూచించారు- ప్రజానాయకులు సక్రమంగా వ్యవహరించడానికి ప్రజలు చైతన్యవంతులు కావాలనీ, అందు నిమిత్తం కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వశాఖ ప్రచురిస్తున్న సాహిత్యం ఎంతో ఉపయోగపడుతుందనీ, ప్రజలు కేవలం దానిని పఠించడంలో సరిపెట్టక చర్చాగోష్ఠులలో పాల్గొనాలనీ ఆయన హితవుచెప్పారు-

మనదేశంలో మేధావంతుల కొరత లేదనీ, అయితే గ్రామ ప్రజలలోని చీలికలు, తగాయిదాలు వారిలో నిబిడీకృతమైన శక్తిసామర్థ్యాలు వెలికి రాకుండా చేస్తున్నాయనీ, ప్రభుత్వోద్యోగుల శక్తిసామర్థ్యాలను అభివృద్ధి కృషివైపుకు మళ్ళించడం జరిగినదనీ, సమాజ వికాస కార్యక్రమంలో పాల్గొనడానికి ముందుకు వస్తున్న గ్రామ ప్రజలలో కూడ అట్టి మార్పు రావాలనీ ఆయన అన్నారు-

కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వశాఖ తాలూకు పార్లమెంటు సభ్యుల సలహా సంఘం ఇతర సలహా సంఘాలన్నింటికంటె హెచ్చుమంది సభ్యులను కలిగివున్నదనీ, కార్యక్రమ పరిశీలనా కేంద్రంలోనూ ముస్సూరీలోని శిక్షణ కోర్సులలోనూ పాల్గొనడానికి అనేకమంది ముందుకు రావడం, దేశం నలుమూలలా పర్యటించి సమాజ వికాస కార్యక్రమ నిర్వహణను పరిశీలించిరాష్ట్రప్రభుత్వాలకూ, కేంద్ర మంత్రిత్వ శాఖకూ తమ అభిప్రాయాలను తెలియ చేస్తున్నారనీ, యీ కార్యక్రమంపట్ల వారు ప్రదర్శిస్తున్న ఆసక్తికి యిదే నిదర్శనమని శ్రీ దే అన్నారు-

---

నేరాలు, శిక్షలు

సంవత్సరం కఠినశిక్ష

మాజీ సివిలియన్ టైలెటుగా పనిచేసిన అబ్దుల్ హక్‌కు 6వ సిటీ మేజిస్ట్రేటు వెంకట రత్నం నగరంలోని ఎనిమిది ప్రదేశాలలో దొంగతనాలు చేసినందుకు ఒక సంవత్సరం కఠిన శిక్షను వేశారు. ఈ ఎనిమిది కేసులలోను రు 10 నుండి రు 25 వరకు జరిమానాలు గూడా వేయబడినవి ఈతనికి.

నగ అపహరణ

రు 1000 విలువగల ఒక నగను నిద్దీపేటలో అపహరించినందుకుగాను నగర పోలీస్ క్రైమ్స్ బ్రాంచి వారు గురప్పను అరెస్టు చేశారు

గురప్ప కడప జిల్లాకు చెందినవాడు. ఇతను వంటలు చేసేవాడు. ఒక పెండ్లిపార్టీకి వంట చేయడానికి ఈతన్ని పెట్టుకోగా ఆతను పెండ్లివిల్లపైగల ఆభరణాన్ని అపహరించి హైదరాబాద్‌కు విక్రయించడానికై రాగా ఇక్కడ పట్టుకొనబడినాడు.

బెయిలు రద్దు

పోలీసులు అరెస్టు చేయనిది లేక డిటెయిన్ చేయనిది అంటిసిపేటరీ బెయిలును ఇచ్చుటకు చట్టప్రకారం అవసరంలేదని హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలఅడిషనల్ సెషన్స్ జడ్జి ఆర్. భాస్కరరావు చిలకలగూడాలోని కిరాణా వర్తకుడు ఎల్లంకి బుచ్చయ్యకు సికింద్రాబాద్ సిటీ మేజిస్ట్రేటు ఇచ్చిన అంటిసిపేటరీ బెయిలును కొట్టివేశారు.

చీకోటి వీరరాజయ్య చేసిన ఫిర్యాదుపై పోలీసులు దొంగతనం మరియు దౌర్జన్యం జరిపినట్టు బుచ్చయ్యపై ఒక కేసును రిజిస్టరు చేశారు- ఈతను దౌర్జన్యం జరుపడమేకాక రు 300 నగదును అపహరించాడట- తనను అరెస్టు చేస్తారన్న అనుమానంతో బుచ్చయ్య అంటిసిపేటరీ బెయిలును తీసుకొన్నాడు- దీనిపై పోలీసులు రివిజన్‌కు అపీల్ చేశారు-

రాగితీగె దొంగతనం

రాగితీగె దొంగతనం చేసే క్రైమ్ అవ్వాల్ అనునాతనికి 7వ నగర మేజిస్ట్రేటు 6 నెలల కఠినశిక్షను రు 100 జరిమానాను విధించారు- ఈ నిందితునివద్ద నూరు పౌండ్ల రాగితీగె పట్టుబడినదట- ఈతను పదిసార్లు రాగితీగెను అపహరించినట్టు చెప్పబడుచున్నది-

విధి నిర్వహణకు అవరోధం

8 వ నగర మేజిస్ట్రేటు ముందు మహ్మద్ అబ్దుల్ రహమాన్ అను రైల్వే ఉద్యోగి షేఖ్ మహబూబ్ అను పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు తన విధిని నిర్వహిస్తుండగా ఆటంకాన్ని కలిగించాడని 353 ఐ. పి. సి. క్రింద చార్జాన్ చేయబడినాడు- ఈతని తమ్ముడు ముఖ్తార్ దారినపోయే విద్యార్థినుల ఇబ్బంది పెడుతున్నాడని పోలీసు స్టేషన్‌కు పిలుచుకొని పోవుటకు షేఖ్ మహబూబ్ రాగా మహ్మద్ అబ్దుల్ రహమాన్ నానా దుర్భాషలాడి ఆతనిపైబడి యూనిఫారమును చింపివేశాడట.

ఎల్.డి.సి.లు, యు.డి.సి.లకు గాను డిప్లొమా కోర్సు

మొట్టమొదటగా రాజస్థాన్‌లోని ఆరుకళాశాలల్లో ఏర్పాటు

జయపూర్, జులై 2

నైపుణ్యతేరియటు, వ్యాపార రంగాలలో శిక్షణకై జూనియర్ డిప్లొమా కోర్సు ఒకటి రాజస్థాన్ ప్రభుత్వము వర్తమాన విద్యాసంవత్సరం నుండి 6 కాలేజీల్లో ప్రవేశపెట్టబోతున్నది. ఈ కోర్సు 2 సంవత్సరాలు-

ఇటువంటికోర్సు ప్రవేశపెట్టడంలో బహుశా యావద్భారతంలోను రాజస్థాన్ దే ప్రథమస్థానం అనిచెలుస్తున్నది. ఈ యేడాది ఒక్కొక్క కాలేజీలో యీకోర్సుకై 40 మంది చొప్పున విద్యార్థులు చేర్చుకోబడుతారు-

ఈ డిప్లొమా కోర్సులలో ప్యాసైనవారికి ఎల్-డి-సి లుగా చేర్చుకొనేప్పుడు ప్రాధాన్యం ఇవ్వబడుతుందట- ఈ కోర్సుల్లో అధిక మార్కులతో ప్యాసయితే అప్పర్ డివిజన్ గుమాస్తాగిరీలు కూడా ఇవ్వవచ్చు-

ఈ డిప్లొమా కోర్సులో చేరుటే విషయాలు ఇవి:

హిందీ,ఇంగ్లీషు, పరిపాలనావ్యవస్థలోని ఆఫీసు దినవారీ వ్యవహారాలు, దేశంలో ఆర్థిక ప్రణాళిక, భారతరాజ్యాంగం, చరిత్ర, సంస్కృతి, రాజస్థాన్ ఆర్థికాభివృద్ధి, హిందీఇంగ్లీషుల్లో టైప్‌రైటింగ్, బుక్‌కీపింగ్, అకౌంటెన్సీ-

60 శాతం పైబడి మార్కులు తెచ్చుకున్నవారు సామర్థ్యంతోప్యాసైనట్లు గుర్తింపబడుతుంది-

కేరళ ఉద్యమం ప్రజా ఉద్యమమే

కాంగ్రెసువారిది మాత్రమే కాదనీ అక్కడి ప్రజలు ప్రభుత్వంతోవిసిపిపోయారనీఒకపర్యటకునివివరణ

హైదరాబాద్, జులై 2

ఇటీవలగా కేరళలో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ జమయతుల్ ఉలేమా [గుంటూరు] ప్రధాన కార్యదర్శి ముస్లీ మహ్మద్‌మస్తాన్ త్రివేండం నుండి మా కార్యాలయానికి ఒక లేఖ వ్రాస్తూ ఇలా పేర్కొనినారు:

"నేను కన్యాకుమారి అగ్రానికి వెళ్ళుతూ దారిలో త్రివేండంలోను, మరికొన్ని కేరళపట్టణాల్లోను దిగడం సంభవించింది. ఇక్కడి ప్రజలతో నేను మాట్లాడాను, పరిస్థితులుగమనించాను. కేరళలో సాగుతున్న ఉద్యమం కాంగ్రెసువారి ఉద్యమం కాదనీ యావత్తుప్రజలూ ప్రభుత్వపుతోటలిచేరియన్ విధానానికి విసిపిపోయి ఉద్యమం తెచ్చారని నేను నిశ్చయానికి వచ్చాను-పైగా కేరళప్రజలక భగవంతునిపట్లనమ్మకంఉంది, వారుభగవదారాధకులు- కాని కమ్యూనిస్టుప్రభుత్వం పాశ్చాత్యగంధాలు తదితర విధానాలద్వారా సంస్కృతికి, మతానికి దూరంగా ప్రజలు లాక్కుపోళ్ళబడుతున్న పరిస్థితిపట్ల కేరళ ప్రజలు నిరసన కలిగిఉన్నారు-

ప్రజా స్వామ్యాన్ని రాజ్యాంగపు ప్రజాస్వామ్యస్వరూపాన్ని పూర్తిగా పరిరక్షించాలనే కేరళలో ప్రతివారూ కోరుతున్నారు.

కేరళప్రభుత్వం తలపెట్టిన విద్యాచట్టంవల్ల మైనార్టీలకు ప్రాథమిక హక్కులు నిరాకరింపబడుతున్నాయి. కమ్యూనిస్టు ప్రభుత్వం కనుక పదవి నుండి వైదొలగని పక్షంలో కేరళ ప్రజలు తామెలాగూ కృతనిశ్చయులై ఉన్నారు కాబట్టి స్థానికసంస్థలకు ఎన్నికైనవారంతా రాజీనామాలు ఇవ్వడం ఖాయం."

మా కార్యాలయానికి నేడు చేరిన యీలేఖ జూన్ 30వ తేదిన వ్రాయబడింది.

రోడ్డు మరమ్మతు

బేగంపేట విమానాశ్రయాన్ని కలుపు రోడ్డును మరమ్మతు చేయటానికీ, అభివృద్ధి పరచటానికీ ఖర్చుల క్రింద రూ. 1.33 లక్షల అంచనాను ప్రభుత్వం మంజూరు చేసింది.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405-4 మీ (740 కిలోసై)

శనివారం, జూలై 4

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తె.వా, 7-15 విజయవాడ వలె 7-45 సంగీతశకుణ 8-00 అం. వా, 8-15 హిం. వా, 8-30 బాలానందం, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి [విజయవాడ నుండి రిలే] 1-30 పి. పావని: లలితసంగీతం 1-50 తె.వా, 2 00 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-10 ఉ-వా, 2-20 పిల్లల కార్యక్రమము [తెలుగు] [విజయవాడ నుండి రిలే] 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7-00 తె.వా, 7-15 ఘజల్ (ఎ.భ), 7-30 మహాభారత సర్వస్వం ప్రసంగము [విజయవాడ నుండి రిలే] 7-40 నక్షత్రాయోసారభ్: ప్రసంగం [హిందీ] 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 ప్రసంగం 8-15 బి. ఎమ్. ఖాన్: సారంగి 8-30 రేడియోన్యూస్‌రీల్ 8-40 విరామసంగీతం [భ], 8-45 సుగమ్ సంగీత్ [భ], 9-00 అం.వా, 9-15 ఉ.వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము [ఢిల్లీ నుండి రిలే] 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42-02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 2-00 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 9-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె 7-40 లలితసంగీతం (ఎ.భ), 7-50 హైదరాబాద్ ఎ వలె 9-15 హాస్యవల్లరి [విజయవాడ నుండి రిలే] 9-30 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసై]

ఉ॥ 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6-35 వాద్యసంగీతం, 6-40 భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 బలిజేపల్లి రామకృష్ణ 7.45 సంగీతశకుణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, [హైదరాబాదు నుండి రిలే] 1-00 వనితా వాణి 1-30 లలితసంగీతం (ఎ.భ), 1-50 తె-వా, 2 00 గానసుధ (భ), 2-20 బొమ్మరిల్లు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6 15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మహాభారత సర్వస్వము: ప్రసంగము విశ్వనాథ సత్యనారాయణ 7-40 చిత్రగానం [భ] 8-00 బలిజేపల్లి రామకృష్ణ 8 30 రేడియోన్యూస్‌రీల్ 8-40 సుగమ్‌సంగీత్ 9-00 అం.వా, 9-15 హాస్యవల్లరి: 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమము [ఢిల్లీ నుండి రిలే] 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బిహార్ పోలీస్‌కమిషన్

మద్రాస్‌కు ప్రయాణం

హైదరాబాద్, జులై 2

హైదరాబాద్‌లో రెండు రోజులు గడిపిన తర్వాత బిహార్ ప్రభుత్వ పోలీసు కమిషన్ నిన్నమద్రాస్‌కు ప్రయాణమైనది.

పాట్నా హైకోర్టు మాజీజడ్జి బి.పి; జమూర్ అధ్యక్షతన ఈ కమిషన్ మన దేశంలోని అన్ని రాష్ట్రాలలో పర్యటిస్తూ ఆయారాష్ట్రాల పోలీస్ శాఖల నిర్వహణ విధానాలను పరిశీలిస్తున్నది ఈకమిషన్‌లో బిహార్ ప్రభుత్వ హోం సెక్రెటరీ ఎం-కె- సిన్హా, అడిషనల్ సెక్రెటరీ ఎ-కె-పి-సిన్హా, బసవన్‌సింగ్ ఎం-ఎల్-ఏ, ఎన్-పి- ముఖర్జీ ఎల్-ఎస్-సుంధానే ఎం-ఎల్-ఏ, ఎస్.కె. బాగెల్ ఎం-ఎల్-ఏ, ఎన్-కె-ప్రసాద్ పి-రావులైన్స్ కలరు.

వాయిదా వ్యాపార మార్కెట్ల డైరెక్టర్ల సమావేశం

జులై 27న బొంబాయిలో

బొంబాయి, జులై 2

సరిగణనపొందిన వాయిదా వ్యాపారం మార్కెట్ల డైరెక్టర్ల బోర్డుకు కేంద్ర ప్రభుత్వం నామినేటు చేసిన డైరెక్టర్ల సమావేశం 1959 జులై 27న బొంబాయిలో జరుగుతుంది. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. వాయిదా వ్యాపార మార్కెట్లసంఘం అధ్యక్షుడు శ్రీ డబ్ల్యు- ఆర్- వాయా అధ్యక్షతవహిస్తారు. వాయిదావ్యాపారం కంట్రాక్టుల క్రమబద్ధం చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ఈ పదేళ్ళలో మూ ఇట్టిసమావేశం జరగడం ఇదే మొదటిసారి. దీనికి 50మంది డైరెక్టర్లు హాజరుకాగలరు.

పరిగణనపొందిన సంఘాల సమీక్ష, డైరెక్టర్లపాత్రి, వారివిధి బాధ్యతలు మొదలయిన విషయాలపై చర్చలు జరుగగలవు.

ఆంధ్రప్రదేశ్ కోళ్ల పెంపకం సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, జులై 2

ఆంధ్రప్రదేశ్‌కోళ్ళపెంపకంధారుల సంఘ వార్షిక సర్వసభ్య సమావేశం సికింద్రాబాద్‌లోని పశు వైద్య ఆస్పత్రిలో నవాబ్ మన్సబ్‌జంగ్ అధ్యక్షతన జరిగినది. దీనికి పశుపెంపక శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.కె. దేవానందం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి-ఎ-పి రాజకోళ్ళ పెంపకం అధికారి డాక్టర్ సీతారామరావు ప్రత్యేకాహ్వానంపై ఈ సమావేశానికి హాజరయినారు- వచ్చే సంవత్సరానికి నవాబ్ మన్సబ్‌జంగ్ అధ్యక్షులుగా ఎన్నికయినారు. మిగతాకార్యవర్గం ఈవిధముగా ఉన్నది:— ఆర్. జామోదర రెడ్డి, ఎర్రన్నయ్య శ్రీమతిరాణి రామదేవారావు ఉపాధ్యక్షులు: పి. ఇంద్రసేనరెడ్డి, కోశాధికారి ఎస్. ఎ పి. ప్రసాద్, కార్యదర్శి ఎమ్. ఎ. ఖాన్ జాయింట్ సెక్రెటరీ, ఇంకొక ఎనిమిది మంది సభ్యులు గూడా ఎన్నికయినారు.

సేద్య యోగ్యమయిన బంజరు భూములు

పునరుద్ధరణను గూర్చి ప్రవీణుల సంఘం నియామకం

న్యూఢిల్లీ, జులై 2

దేశంలోని సేద్యయోగ్యమయిన బంజరుభూముల విస్తీర్ణాన్ని పరిశీలించి అధిక వ్యవసాయోత్పత్తులకు అవిచ్ఛిన్న వరకు తోడ్పడేది నిర్ణయించడానికి భారతప్రభుత్వం ఒక ప్రవీణులసంఘాన్ని నెలకొల్పింది. ఈసంఘంసభ్యులు తాము పర్యటించనున్న రాష్ట్రాలలోని నిబ్బంది యొక్క సహకార సమన్వయాలతో తమ కృషిని నిర్వహిస్తారు.

ఈ సంఘం సభ్యులు రానున్న 2 మూడు నెలలలో రాష్ట్రప్రభుత్వాలతోడ్పాటుతో ప్రాథమిక సమాచారాన్ని సేకరించడం మొదలుపెట్టి 1959 సెప్టెంబరు ప్రారంభంనుంచి రాష్ట్రాల పర్యటనను మొదలుపెడతారు.

భారతప్రభుత్వ ఆహారవ్యవసాయ మంత్రిత్వశాఖ తాలూకు వ్యవసాయ కమిషనర్ డాక్టర్ బి-యస్-ఉప్పల్ అధ్యక్షత క్రింద ఈసంఘం పనిచేస్తుంది

దేశంలోని సాగుకు యోగ్యమైన బంజరు భూముల విస్తీర్ణాన్ని రకరకాలుగా అంచనా వేశారు. వాటివిస్తీర్ణం కొన్ని మిలియన్‌ల ఎకరాలుగాఉంది. ఈభూములు రెండు రకాలు: వర్షిక బయళ్లుగానూ, వంటచెరుకుకు పనికి వచ్చే చెట్లుగల స్థలాలుగానూ ఉన్నవి ఒకరకం. ఎన్నడూ సాగుచేయనటువంటి లేక సాగుచేసి బంజర్లుగా వదలిపెట్టిన పెద్దభూములు రెండవ రకం. ఈ రెండవరకం భూములే అదనపు వ్యవసాయోత్పత్తులకు యెక్కువగా సహాయపడతాయి- సాగుచేయని భూముల మొత్తం వైశాల్యాన్ని నిర్ణయించవలసి ఉంది.

పాలిటెక్నిక్ రాఫిల్ బహుమతులు

ఆగస్టు 15న రాష్ట్రపతిచే పంపిణీ

హైదరాబాద్, జులై 2

హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్ బహుమతులను ఆగస్టు 15వ తేదీన రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ అందజేస్తారు-

జులై 15వ తేదీతో రాఫిల్ టికెట్ల అమ్మకం పూర్తవుతుంది.

ఉక్కు కొరతవల్ల ప్రాజెక్టు పనుల్లో జాప్యం

ఫలితంగా రాష్ట్ర వ్యవసాయోత్పత్తి అంచనాలు తగ్గగలవా?

హైదరాబాద్, జులై 2

ప్రాజెక్టులు, వంతెనల నిర్మాణానికయి వచ్చిన మొత్తం ఉక్కు ఆ ధర్మపరిదేశ్‌కు సరిగా కేంద్రంనుండి అందజేయబడడం లేదు. ఈ పరిస్థితి ఫలితంగా నిర్ణీతమయిన టార్జెటులను రాష్ట్రం సాధించలేకపోగా ఆ ఫలితంగా రాష్ట్రములో వ్యవసాయోత్పత్తి అనుకున్నంతగా జరగకపోవచ్చుననికూడా తెలుస్తున్నది-

1958-59లో రాష్ట్రంలో ప్రాజెక్టులు వంతెనల నిర్మాణానికయి 9వేలటన్నుల ఉక్కు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది- కాని అందులో నాల్గోవంతు మాత్రమే ఇప్పటికి అందజేయబడింది.

కృష్ణాబరాజ్‌కు 1300 టన్నుల ఉక్కుకావాలి- కాని 330 టన్నులు సప్లయిఅయింది. దీనితో పట్టర్ల నిర్మాణంపని వెనుక బడుతుంది ఇందువల్ల యీ బరాజ్ క్రింద జరగాల్సిన వ్యవసాయోత్పత్తి అంచనా తక్కువ కాగలదని అనుమానిస్తున్నారు.

రెండో ప్రణాళికలోనే చేర్చబడిన కృష్ణవంతెన [మహబూబ్‌నగర్ జిల్లాలో]. ఇతర వంతెనలు అనుకున్న కాలంలో పూర్తికాజాలక పోవచ్చు

హైదరాబాద్- బిజాపూర్ రోడు మీద 48/7 మైలువద్ద వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 50 వేల మంజూరుచేసినట్లు తెలిసింది.

ఏపూర్ పంచాయత్ ఎన్నికలు

వాయిదా వేస్తూ ప్రభుత్వ ఆదేశం

హైదరాబాద్, జులై 2

రామన్నపేట తాలూకా ఏపూరు గ్రామంలో జూన్ 29న జరుగనున్నట్లనిన గ్రామపంచాయత్ ఎన్నికలను వాయిదావేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినది ప్రభుత్వం శాంతిభద్రతల పరిపోషణదృష్ట్యా ఈచర్యను తీసుకొన్నది. ఈగ్రామానికి పోలీసు సిబ్బంది పంపబడినది గూడా.

మంగల్‌హాట్‌లో సినీమాహాల్ నిర్మాణం

కూడదని ప్రభుత్వానికి పురప్రముఖుల మెమొరాండం

హైదరాబాదు, జులై 2

మంగల్ హాట్ [సీతారాంపేట] లో సినీమా హాల్ నిర్మాణానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఆక్షేపణను తెలుపుతూ దాదాపు 440 మంది ముఖ్యమంత్రి సంజీవరెడ్డి స్థానిక స్వపరిపాలనా మంత్రి డి. సంజీవయ్య హోంమంత్రి ఎమ్. నరసింగరావు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం పి. పాయ్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎస్. ఎన్. శాస్త్రి గారలకు ఒకమెమొరాండాన్ని అందచేశారు ఈ మెమొరాండాన్ని సంతకం చేసిన వారిలో మాజీమంత్రి గోపాల్ రావు ఎద్దోటే, వినాయకరావు విద్యాలంకార్ ఎం పి, వి వి చౌదరి బార్ ఎట్ లా, పూర్ణచంద్ర పాకిర్ మిలాప్ సంపాదకుడు, అమీల్ అహ్మద్, లక్ష్మీనివాస్ గనేరివాల్ కలరు. ఈ ప్రదేశంలోని సినీమాహాలు నిర్మాణంవల్ల ఇక్కడి వాతావరణం చెడిపోయి శాంతిభద్రతలకు ఆఘాతం కలుగగలదని తెలిపారు.

హోమియోపథిక్ మెడికల్ ప్రాక్టీషనర్ల సమావేశం

విజయవాడ, జులై 2

ఆగస్టు 2వ తేదీన విజయవాడలో హోమియోపథిక్ మెడికల్ ప్రాక్టీషనర్‌ల సమావేశం స్థానికహోమియోపథిక్ సంఘ ఆధ్వర్యంలో జర్గుతుంది కేంద్ర సమాజాభివృద్ధి ఉపమంత్రి బి ఎస్. మూర్తి ఈసమావేశాన్ని ప్రారంభిస్తారు

జ్యోతిర్వేద సంసత్

ద్వాదశ సమావేశము

సికింద్రాబాదు కన్యకాపరమేశ్వరి దేవాలయములో శ్రీ జ్యోతిర్వేద సంసత్ ద్వాదశ సమావేశము 5వ తేదీ సాయంత్రం 4 గంటలకు శ్రీరామాచార్య స్వాములవారి అధ్యక్షతన జరుగును- శ్రీ బి జు మశ్శ మాధవశర్మ దృగ్గణిత, పూర్వ పద్ధతి పంచాంగములలో ఏది సర్వకర్మలకు ఆచరణయోగ్యమో సప్రమాణముగా వివరింతురు.

నవాబుల బంగ్లాల నుండి సంపాదించినవి.

(తప్పక దర్శించండి)

గొప్ప వేలం అమ్మకము

(మూసాబిల్డింగ్, అబిడ్‌రోడ్, హైదరాబాద్.

గోల్డెన్ ఫేమ్సుతో పెద్దసైజుల ఫ్రెంచి అద్దములు. పెద్ద సైజుల ఇంగ్లీషు ఆయిల్ పెయింటింగ్స్, పూర్వపు చైనా క్యూరియోలు, కట్ గ్లాస్ పీసులు, చాందిలరీలు మార్బుల్ & కంచువిగ్రహములు, పర్షియన్ & ఇంగ్లీషు తివాచీలు, కాశ్మీరి & కట్లరీ మరియు వేలాది అత్యుత్తమ ఆకర్షణీయ వస్తువులు మరియు ఇంగ్లీషు, బొంబాయి తయారీల హైక్లాస్ ఫర్నిచర్,

జులై 8, 4 తేదీలలో తనిఖీ.

(జె. మూసా & సన్స్)

ఆక్షనీర్స్

బ్రాంచి, మూసాబిల్డింగ్, అబిడ్‌రోడ్, (ఫోన్- 4849)

అద్భుతమయిన 6 వ సంయుక్త వారము

నవశక్తి ఫిలిమ్స్ వారి

మాయింటి మహాలక్ష్మి

సాగర్ & చిత్రా

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-14, 6-00 మరియు 9-30.

మరియు మార్కండేయ - వరంగల్

(Nima) నవయుగ రిలీజ్.

నెయ్‌వేలివద్ద ఇంజనీర్లు ప్రకృతిమీద విజయమును సాధిస్తున్నారు!

లాస్టేదూరముకాని భావిలో నెయ్‌వేలి పట్టణపు గనులనుండి ప్రతి ఏడాది లక్షలాది టన్నుల లిగ్నైట్ లభ్యమవుతుంది. వేలకొలది యిండ్లలో వంటచెఱకునకు, ఎఱువులకు, ఒక పెద్ద థెర్మల్ స్టేషనులో పాతకమునకు, ఎన్నో పరిశ్రమలకు అవసరమయే ఉప పదార్థములను అందించుటకు యీ లిగ్నైట్ ఉపయోగపడుతుంది. దానిని తీయునపుడు పంపుచేయబడే నీటికో విశాలమైన భూమింకు నీటి పారుదల పెట్టవచ్చును. ఇవన్నీకాక, ఈ పథకము మూలముగా ఎన్నో వేలమందికి జీవనోపాధి కలుగుతుంది.

ఈ ఘనమైన బహుళ ప్రయోజన పథకము భారతదేశమునకు, అందులో ముఖ్యముగా దక్షిణ దేశమునకు, మేలు చేకూరుస్తుంది. కాని, దీనిని పూర్తిచేయుటకు ఆధునికమైన పరికరముల సహాయమునకు తోడు నిపుణులైన ఇంజనీర్ల కౌశలము కూడ అవసరము. లిగ్నైట్ 180 అడుగుల లోతున నీటి పీడనముక్రింద పడిఉంది. 60 అడుగుల మందములో 75 చ॥ మైళ్లు పైగా విస్తారమైన ప్రదేశములో వ్యాపించి ఉన్న లిగ్నైట్‌ను చేరుటకు ప్రతి నిమిషము 48,000 గాలన్ల నీళ్లను తోడాలి. 2,70,00,000 ఘన గజముల మట్టిని తీయాలి. ఈ ఘనమైన పథకమునకు కావలసిన యంత్ర సామగ్రిని చాలవరకు లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్‌వారు సరఫరాచేసేరు.

గొప్ప పథకములో ఒక భాగము

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ వారి ద్వారా సరఫరా చేయబడిన యంత్ర సామగ్రిలో ఎన్నో 'ఎల్ ఎమ్ జి' బకెట్ వీల్ ఎక్స్‌కవేటర్లు, 'ఎల్ ఎమ్ జి' స్ప్రెడర్లు, కేటర్‌పిల్లర్ ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు మరియు బాటమ్ డంపర్లు, 'ఫెయిలింగ్' డ్రిల్లులు, జాన్‌స్టన్ టర్‌బైన్ పంపులు, 8 మైళ్ల పొడవు బెల్ట్ కన్‌వేయర్ సిస్టమును కంట్రోలు చేయుటకు 'ఎల్ కె' స్విచ్‌గేర్, ఉన్నాయి. ప్రభుత్వపు ఇంజనీర్లకు మరియు వారి సాంకేతిక సలహాదార్లకు యీ యంత్ర సామగ్రికి సంబంధించిన సేవా సహాయములను ఎప్పటికప్పుడే యిచ్చుటకు 'ఎల్ & టి' ఇంజనీర్లు రాత్రింబగళ్లు నెయ్‌వేలివద్ద సిద్ధముగా ఉన్నారు.

భారతదేశములో చాల సంవత్సరముల క్రితము స్థాపింపబడిన లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ యిటువంటి గొప్ప పథకములో అది నిర్వహిస్తున్న పాత్రకు గర్వపడుతోంది. కంపెనీకి పేరుతెచ్చిన విధముగా ఇతరచోట్లవలె నెయ్‌వేలివద్ద కూడ సేవా సహాయములను చేయుటకు దృఢ నిశ్చయముతో ఉంది.

సేవే సఫలతకు మూలమంత్రము!

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్

ఇంజనీర్లు

పి. ఒ. బాక్స్ 278, బొంబాయి 1 మరియు: కలకత్తా . మద్రాసు . ఢిల్లీ . బెంగుళూరు . కొచ్చిన్

డివిజనులు: • రెయిరీ మరియు రెఫ్రిజిరేషన్ • భూమిని చదునుచేయు మరియు వ్యవసాయ సామగ్రి • డ్రిల్లింగ్ మరియు మైనింగ్ • పెద్ద మెషినరీ • పారిశ్రామిక ఉపకరణములు • విద్యుత్ పరికరములు మరియు స్విచ్‌గేర్ • సివిల్ ఇంజనీరింగ్ • ఇరక్షన్ • మ్యాన్యుఫేక్చరింగ్ • సర్వీసింగ్



నెయ్‌వేలి దగ్గర అతి ముఖ్యమైన యంత్ర సామగ్రి — లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ వారిద్వారా సరఫరా చేయబడిన 'ఎల్ ఎమ్ జి' బకెట్ వీల్ ఎక్స్‌కవేటరు. ప్రతి సంవత్సరము 1,00,00,000 ఘన గజముల మట్టిని తీయు పనిలో ప్రతి చక్రము సహాయపడుతుంది

నోటీసు

1945 కంటోన్మెంటు ఎలక్షన్ రూల్సులోని 8 వ రూలును అనుసరించి సికింద్రాబాద్ కంటోన్మెంటు బోర్డు యొక్క నవరించబడిన ముసాయిదా ఓటర్ల పట్టికలు ప్రచురించబడి సికింద్రాబాద్ కంటోన్మెంటుబోర్డు ఆఫీసులో ఉంచబడినవని సికింద్రాబాద్ కంటోన్మెంటు ప్రజలకు ఇందుమూలకముగా తెలుపనైనది. ఇవి పై ఆఫీసులో 20 జులై 1959 వరకు ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4 గం॥ వరకు ఇన్స్పెక్షన్ కై ఉంచబడగలవు.

కంటోన్మెంటు బోర్డు ఆఫీసు, సికింద్రాబాద్, 30 జూన్ 1959

ఎన్. ఎస్. గిల్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సికింద్రాబాద్ కంటోన్మెంటు.

నేటిరాత్రి నేటిరాత్రి

ఆకర్షణీయమైన అత్యుత్తమ ప్రేమఘట్టములతో దోపిడీజట్టులోనిబాలిక తన సాహసోపేత కృత్యముల చిత్రించినది.

శాంతినికేతన్ ఫిలిమ్స్

'సి. ఐ. డి. గరల్'

తా॥ గీతాబాలి, బాలరాజ్ సహని, కన్హయలాల్, పతంజలి, కుముద్ త్రిపాఠి, హెలెన్.

దర్శకత్వం: రవీంద్ర దేవ్. సంగీతం: రోషన్.

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల, (Trupix)

ఇంపయిన 5 వ సంయుక్త వారము

శాస్త్రీయమైన సంగీతముతో

కుటుంబముల ఆకర్షించు ఉత్తమ కథావస్తువు.

సుభాష్ పిక్చర్స్ వారి

బేదర్ద్ జమానా క్యాజానె

అశోక్‌కుమార్ 'నిరూపరాయ్' ప్రాణ్, జతిన్, సుదేశ్, హెలెన్, షేక్.

దర్శకత్వం: బాబూభాయ్‌మిస్త్రీ. సంగీతం: కల్యాణ్‌జీవీర్‌జీ.

ప్రభాత్ - హైద్రాబాద్.

ఆటల సమయాలు 3-30, 6-30, 9-30 గం॥

[Trupix] (శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)

త్వరలో వస్తున్నది

ఇంపైన పాటలు, పసందైన హాస్యముగల ఉత్తమ చిత్రము

నిషాత్ ఫిలిమ్స్

* జరబచ్‌కే *

తా॥ నందా, జానీవాకర్, సురేష్, షమ్మి, టానీవాకర్, హెలెన్.

దర్శకత్వం: ఎస్. ఎ. అన్సారి. సంగీతం: నౌషాద్.

తేదీ & థియేటర్లకై ఎదురుచూడండి.

బాలాజీ పిక్చర్స్ విడుదల

(NIMA)



జులై 4 వ తేదీ అమెరికా స్వాతంత్ర్య ప్రకటన దినం ఆ ప్రకటన ముసాయిదాకమిటీ సభ్యులు (ఎడమ నుండి కుడికి) బెంజమిన్ ఫ్రాంక్లిన్, తామస్ జఫర్సన్, జాన్ ఆడమ్స్ రాబర్టు లివింగ్‌స్టన్, రోజర్ షెర్మన్. ఈ ప్రకటనను 1776 జులై నాలుగున కాంటినెంటల్ కాంగ్రెస్ ఆమోదించింది.

అమెరికా స్వాతంత్ర్య దినం

(శ్రీ కె. కె. దుగ్గల్)

అది 1776 వ సంవత్సరం జూలై మాసంలో రెండవ రోజు — మంగళవారం. ఫిలడెల్ఫియా (పెన్సిల్వేనియా) ప్రభుత్వ భవనంమీద మేఘాలుఆలముకొన్నవి. ఎత్తయిన దాని గోపురంలో ఒక గంట ప్రేలాడుతున్నది- ఆ గంట మీద "భూమండలం అంతటికీ అందలి ప్రజలందరికీ స్వాతంత్ర్యం ప్రకటించండి" అని ఉల్లేఖించబడిఉన్నది-పవిత్ర గ్రంథం [బైబిల్] లోని ఈ దివ్య వాక్యం భవిష్యత్తును వినిపిస్తున్నది- నాడు ఇక్కడ 13 అమెరికన్ కాలనీల ప్రతినిధులు బ్రిటన్ నుంచివిముక్తి పొంది "స్వాతంత్ర్య ప్రకటన" చేయటానికి సమావేశమైనారు- ఈ 13 కాలనీల చరిత్రలో అపూర్వమైన ఒక ముఖ్య తీర్మానంమీద వోటు చేయటానికి వారక్కడ కూడారు—

వర్జీనియా ప్రతినిధి రిచర్డు హెన్రీ లీ తీర్మానం ప్రతిపాదించాడు:

సమావేశమంతా సంశయ వాతావరణం క్రమ్మింది- 13 కాలనీల స్వాతంత్ర్యాని ఏకగ్రీవంగా వోటు చేస్తవా? న్యూయార్కు, పెన్సిల్వేనియా, దక్షిణ కెరోలీనా ప్రతిఘటించినవి- ఆ రాష్ట్రాలు విప్లవాన్ని వ్యతిరేకించినవి- ఈ కీలక సమయంలోనే జనరల్ వాషింగ్‌టన్‌నుంచి ఒక సందేశం వచ్చింది- ఆ సందేశంతో గాలి విప్లవ వాదులవైపు మొగ్గింది- న్యూయార్కు రేవులో బ్రిటిష నౌకలు మూడు, నాలుగు దాకా కనపడుతున్నవనీ, దాడి తప్పక పోవచ్చుననీ, ఈ ఆపదను అధిగమించటానికి తమ యావచ్ఛక్తులను ఒడ్డవలసి ఉంటుందనీ వాషింగ్‌టన్ తన సందేశంలో తెల్పాడు- ఈ విధంగా ముంచుకవస్తున్న ప్రమాదమే—అటూ — ఇటూ ఊగుతున్నవారిని విప్లవం వైపుకు మొగ్గించింది. వోటింగు ప్రారంభమైంది-

తీర్మానానికి అనుకూలంగా వోటు చేయటానికి ఇష్టంలేని ఇద్దరు పెన్సిల్వేనియా ప్రతినిధులు, తమ రాష్ట్ర ప్రతినిధివర్గంలో విభిన్నాభిప్రాయాన్ని తొలగించే ఉద్దేశంతో స్టేటు హౌసు వెలుపలే ఉండిపోయారు- న్యూయార్కు ప్రతినిధివర్గం కెరోలీనా ప్రతినిధి వర్గం నిజమైన సహకారధోరణి ప్రదర్శించాలనేతత్వంతో చివరినిముషంలో తీర్మానానికి అనుకూలంగా వోటు చేసింది- ఇందులో పాల్గొన్న 12 కాలనీల స్వాతంత్ర్యానికి ఏకగ్రీవంగా వోటు చేసినవి-

ఈ తీర్మానం ఆమోదించబడిన వెంటనే థామస్ జెఫర్సన్ రూపొందించిన స్వాతంత్ర్య ప్రకటన ముసాయిదాను కాంగ్రెసు చర్చకు తీసుకున్నది-

1776 జులై 3 వ తేదీ రాత్రి వరకూ కాంగ్రెసులో ఏకాభిప్రాయం కుదరలేదు. మరునాటి దాకా చర్చ సాగింది. గురువారం—జులై 4వ తేదీన అంతా కుశాంతమయింది- ఉదయం 9 గంటలకు కాంగ్రెసు సమావేశమైనప్పుడు ఉష్ణోగ్రత 72 ఫారెన్‌హీట్ గీలు, ప్రెసిడెంట్ హాన్‌కాక్ సమావేశం ప్రారంభించగానే తిరిగి వివాదం చెలరేగింది. సాయంకాలందాకా వాదోపవాదాలు జర్గుతూనేఉన్నవి- "వాతావరణం నిప్పులు చెరుగుతున్నది. ప్రతినిధులు ఉన్నగది ఒక గుర్రాలశాల. గోమార్లు, ఈగలు, మునిగాళ్లమీద నిలబడి వాదించుకుంటున్న ప్రతినిధులపై ముసురుకొని సన్నని మేజోళ్ల గుండా పొడిచి చంపుతున్నవి" అని వర్ణించారు ఆ పరిస్థితిని జెఫర్సన్.

సాయంకాలానికి తిరిగి హాన్‌కాక్ అధ్యక్షపీఠం అలంకరించాడు. వర్జీనియా ప్రతినిధి బెంజమిన్ హారిసన్ ప్రకటన ముసాయిదాను కమిటీ ఆమోదించినదని ప్రకటించాడు. ఆప్రతాన్ని మరొకసారి చదివారు. దానికి ఏకగ్రీవముగా ఓటు చేశారు.

1776 జులై 4 వ తేదీన కాంగ్రెసు సభ్యుల పక్షాన స్వాతంత్ర్య ప్రకటన చదివిన వారు జాన్ హాన్‌కాకు అప్పటికే అలసిపోయిన ప్రతినిధులు వ్రకటనకాపీలను తక్షణమే ఆరాతీశారు. ఇంటు చేయించాలనీ, యునైటెడ్ స్టేట్స్ ప్రతి రాష్ట్రంలోనూ స్వాతంత్ర్య ప్రకటనజరగాలనీ ఆకాంక్షించాడు

ప్రభుత్వభవనం గోపురపు పెద్దగంట గణగణ మ్రోగింది. ప్రేక్షక సమూహంనుంచి జయజయధ్వానాలుమిన్ను ముట్టినవి; ఫిరంగులు ప్రేలినవి. నగారా మ్రోగింది. "దేశమంతటా స్వాతంత్ర్యం ప్రకటిస్తూ" చర్చి గంటలు మ్రోగినవి.

జులై 19 వ తేదీన స్వాతంత్ర్య ప్రకటనను చర్మపత్రంమీద ఉల్లేఖించి ప్రతినిధులచేత సంతకాలు చేయించవలసిందిగా తాకీదులు జారీఅయినవి. సంతకాలు జరిగింది ఆగస్టు 2వ తేదీన జాన్ హాన్‌కాక్ పెద్దపెద్ద అక్షరాలతో తనపేరును చెక్కాడు.

"హాన్‌కాకు సంతకాన్ని తలదన్నేది గొగ్గిరి గొగ్గిరిగా ఉండే స్టెఫెన్ హాప్కిన్స్ (రోడ్ ఐలెండ్ ప్రతినిధి) సంతకం- ఈయన పక్షవాతరోగి-

ఈ స్వాతంత్ర్య ప్రకటన మీద మొత్తం 56మంది సంతకాలుచేశారు- ఈ 56మంది "మహామహులు"లో హెచ్చుమంది యువకులు, పటుత్వం గలవారు, వారిలో ఏడుగురుమాత్రమే అరవయోపడి దాటినవారు- 18 మంది ముప్పైనలభయి సంవత్సరాల ప్రాయంలోపువారే. ముగ్గురుఇరవై—ముప్పైసంవత్సరాల మధ్య ప్రాయం గలవారు-ఒక్కరికీగడ్డంలేదు-మీసాలు లేవు-ఇద్దరు బ్రహ్మచారులు- వారిలో మేధావి బెంజమిన్ ఫ్రాంక్లిన్‌కు 70 సంవత్సరాలు-ఈయన పెన్సిల్వేనియా ప్రతినిధి-కొలదిమంది వృద్ధ కాంగ్రెసు సభ్యులలో ఈయన ఒకరు- మేసచుసెట్స్ ప్రతినిధి జాన్ ఆడమ్స్ తొలి అమెరికన్ వైస్ ప్రెసిడెంట్ అయ్యారు. తర్వాత రెండవ ప్రెసిడెంటుగా వైట్ హౌస్‌లో అడుగిడినవాడు- జఫర్సన్‌కు 33 సంవత్సరాలు-ఈయనపట్ల అందరకూ గొప్ప గౌరవముండేది-అందుకే ఈయన్ను కాలనీల స్వాతంత్ర్యప్రకటన ముసాయిదా తయారు చేయటానికి ఎంచుకున్నారు. కలం ఆయనకు బానిస. జఫర్సన్ ప్రెసిడెంటు ఆడమ్సు క్రింద వైస్ ప్రెసిడెంటుగా ఉన్నాడు- ఆయన [ఆడమ్స్] తర్వాత ప్రెసిడెంటు అయినాడు.

1824వ సంవత్సరం, జులై 4వ తేదీన జరిగిన 50వ స్వాతంత్ర్య వార్షికోత్సవంనాటికి నాడు స్వాతంత్ర్య ప్రకటనపక్షిద సంతకాలుచేసిన ఈ 56 మంది వ్యక్తులలో ముగ్గురుచార్లెస్ కెరోల్, జాన్ ఆడమ్స్ థామస్ జఫర్సన్ మాత్రమే మిగిలి ఉన్నారు- ఆ అర్ధశతాబ్ది ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా వాషింగ్టన్ మేయరు ఈ ఘుగ్గురులకు ఆహ్వానాలు పంపాడు. అప్పటికి 91 సంవత్సరాల వయోవృద్ధుడైన జాన్ ఆడమ్స్‌కు ఆ ఉత్సవాలలో పాల్గొనే వోపికలేదు— ఆయన కంటే ఎనిమిది సంవత్సరాలు చిన్నయిన జఫర్సన్ మాంటిసెలోలో మరణశయ్యమీద ఉన్నాడు- విచిత్రముగా ఈస్వాతంత్ర్యయోధులు ఇద్దరూ కొన్ని గంటల తేడాలో ఒకే రోజున 1826 జులై 4వ తేదీ [స్వాతంత్ర్య దినోత్సవం]నాడు కన్నుమూశారు- జఫర్సన్ తన తుది లేఖను వాషింగ్టన్ మేయరు ఆహ్వానానికి జవాబుగా 1826 జూన్ 24 వ తేదీన వ్రాశాడు- ఆ లేఖ ఇది:

"కత్తి పట్టటమో, లేక పరాజయాన్ని అంగీకరించటమో తేలిపోయే ఆనాటి సాహసోపేతమైన, సందేహాస్పదమైన ఆ ఎన్నిక నాడు కూడిన మాలో ఆవాడు మేము చేసిన నిర్ణయాల మేరకు ఈ యాభై సంవత్సరాల అనుభవం, అభ్యుదయతర్వాత శేషించిన కొద్ది మందిని నేను మహానందంతో కలుసుకొని ఉండేవాణ్ణి మానవ స్వత్వాలను గురించి అందరి నేత్రాలు తెరిపిడిపడినవి, ఈ స్వాతంత్ర్య వార్షిక దినోత్సవం ఈస్వత్వాలను గురించి, మన పూర్వ స్మృతులను ఎల్లకాలం మొక్కవోని భక్తితో మనం చేసుకుంటాము.

—

అన్ని వర్గాల వారికి న్యాయం కలుగజేయాలి

ప్రభుత్వంతో సంప్రతింపులకు రాయబార సంఘం ఏర్పాటు చేయాలని రాష్ట్రోద్యోగుల సంఘాల సమష్టి సమావేశంలో తీర్మానం

వరంగల్, జులై 2

ఆంధ్రప్రదేశ్ ఎన్-జి-ఒల అసోసియేషన్, రాష్ట్రప్రభుత్వోపాధ్యాయ సంఘము, ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియటు అసోసియేషను, ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరి టీచర్స్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ నాలుగవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గముల సమష్టి సమావేశము, ఎన్-జి-ఒల సంఘాధ్యక్షులు శ్రీజి-రామచంద్రరావు అధ్యక్షతను ఎవరెస్టు హోటలులో గతనెల 29 వ తేదీన సమావేశమై యీ క్రింది తీర్మానమును ఏకగ్రీవముగ ఆమోదించినది:-

"రాష్ట్ర ఉద్యోగుల జీతాల పునఃపరిశీలన సందర్భంలో మంత్రిమండలి ఉపసంఘ సిఫారసులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయములు ప్రకటించిన అనంతరము ఉత్పన్నమైన పరిస్థితిని జాగ్రత్తతో యీ సమావేశము సమీక్షించి, ఆ నిర్ణయములపట్ల అత్యంత అసంతృప్తి, నైరాశ్యము ప్రకటించుటకు విచారించుచున్నది— పేకమిటీ సిఫారసులలోని అసందర్భాలు, అసంగతాలు ప్రభుత్వం తొలగించుటకు మారుగ, తక్కువ వేతనములు పొందుచున్న వివిధ ఉద్యోగ వర్గాల జీతాల సవరింపు మిక్కిలిఅసమంజసంగా, విచక్షణా రూపంగాఉండి క్రొత్తలోపాలు బయలుదేరాయి- అందు అతిముఖ్యమైనవి దిగువ చూపబడినవి:

1- ప్రభుత్వోపాధ్యాయ సంఘము కోరిన పునర్వర్గీకరణము ఏమాత్రము పరిశీలింపబడలేదు.

2- వాలుగవ తరగతి ఉద్యోగులు, ఎల్-డి-సి-లు, యు-డి-సి-లు, టైపిస్టులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, స్టెనోగ్రాఫర్లకు అవసరమైన సహాయము కలిగింపబడలేదు- పేకమిటి సిఫారసులలోని లాభము ఒకటి మించి వాస్తవికంగా యేమేలు కలుగలేదు.

3- పేకమిటి అంచనాలలో ఎట్టి తప్పులున్నాయో, ఉపసంఘము నివేదికలోని సిఫారసుల నమలువరచుటకు ప్రభుత్వము చూపిన ఆర్థిక వ్యయములో తిరిగి అట్టివే అంకురించాయి. ప్రభుత్వము చూపిన ఆర్థిక వ్యయం నిజమైనదికాదు.

పై విధంగా పేకమిటి నివేదిక సవరింపులో ఉద్యోగులకు ఆశాభంగము, అన్యాయము జరిగినను ప్రభుత్వ నిర్ణయాలు ప్రకటించినపుడు ముఖ్యమంత్రి వెలిబుచ్చిన ఉదాత్త వైఖరి దృష్ట్యా కనీసపు డిమాండ్ల సాధనకు సంబంధించిన భవిష్యత్ కార్యక్రమం దీర్ఘంగా ప్రశాంతంగా ఆలోచించాం. కొన్ని మార్పులతో ప్రభుత్వము తమ నిర్ణయాలను తిరిగి ప్రకటించిన, అన్ని వర్గాలవారు సంతృప్తి చెందుతారని భావిస్తున్నాము- ప్రభుత్వంతో యీ విషయము సంప్రదించుటకు ఒక రాయబార సంఘాన్ని యేర్పాటు చేయుమని సంయుక్త కార్యాచరణ సమితిని కోరుచున్నది. సంప్రదింపులు నిష్ఫలమైన, యిదివరలో నిశ్చయించినట్లుగ బ్యాలటీ కార్యక్రమాన్ని అమలుజరుపాలని కోరుచున్నది- సంయుక్త కార్యాచరణసమితి యిదివరకు అవలంబించిన చర్యలు కార్యక్రమాన్ని ఆమోదిస్తూ సమితి తలబెట్టు మున్ముందు కార్యక్రమాలను శిరసావహిస్తామని యిందు మూలముగ తిరిగి హామీ యిస్తున్నాము. 15 జులై 1959 వరకు రివైజ్డు స్కేళ్ళపట్ల తమ నిర్ణయం తెలుపవలదని సభ్యులందరిని యీ సమష్టి సమావేశము కోరుచున్నది-" [ప-వి]

—...

పదవ వనమహోత్సవం

కేంద్రవ్యవసాయమంత్రి సందేశం

న్యూఢిల్లీ, జులై 2

కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్‌రావ్ ఎస్. దేశముఖ్, నేటి నుండి ప్రారంభమవుతున్న పదవ వనమహోత్సవ సందర్భంలో యీ ప్రభోపయోగమయిన కార్యక్రమములో ప్రజలు తమ శక్తిసామర్థ్యాలు చూపేటట్లుచేయడానికి రాష్ట్రప్రభుత్వాలుఒక ఆచరణ యోగ్యమయిన కార్యక్రమాన్ని అమలుజరుపాలనీసందేశంఇచ్చారు

గ్రామ ప్రజలకు వంటచెరకూ గడ్డి, పండ్లు, కలప మొదలయినవాటిని సరిపడినంతగా సమకూర్చడానికి గాను గ్రామ పరిసరాలలో అడవుల్ని పోషించాలనీ విస్తరింపజేయాలనీ, డా॥ దేశముఖ్ తృతీయ ప్రణాళిక ప్రధాన కార్యక్రమాలలో ఇది ఒకటిగా ఉంటుందని చెప్పారు. తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రజల సహకారంతోనూ, సమాజ వికాస కేంద్రాల సహకారంతోనూ ఏటా నాలుగు మిలియన్‌ల ఎకరాలలో చెట్లువెయ్యాలని సంకల్పించినట్లు డా॥ దేశముఖ్ వెల్లడించారు.

బంజరు భూముల్లోనూ, పోరంబోకుల్లోను చిన్న చిన్న అడవులు పెంచడం, పంటచేల్లోనూ, అక్కడకూడా చెట్లు నాటించడం విషయమై, 1958 ఒక గోష్ఠి సిఫార్సులు చేసి ఉంది ఈ విషయాలను గురించి చర్చిస్తూ డా॥ దేశముఖ్ యీ రెండు శాఖల్ని సమాజ వికాస కేంద్రాలలోనూ వాటి విస్తరణ కార్యకలాపాలలోనూ, సంశ్లేషం చేయొచ్చునన్నారు. వ్యవసాయ క్షేత్రశాలవద్ద చెట్లువాటడంవల్ల గ్రామానికి కావలసిన వంటచెరకూ, గడ్డీ లభిస్తాయనీ, రాబోవు సంవత్సరానికి ఇది ముఖ్యకార్యక్రమ గా ఉండాలనీ కూడా అన్నారు.

డా॥ దేశముఖ్ ఆకు యెరువుగా పనియోగించే చెట్లను బాగా అభివృద్ధి చేయాలని నొక్కి చెప్పారు. ఆకు ఎరువుగా వంట చెరకుగా వాడే గానుగ మొదలయినచెట్లను రోడ్లకిరుప్రక్కలా వంట పొలాల గట్లపైనా, ఇంకా తక్కిన అనువైన ప్రదేశాల్లోను పెద్ద ఎత్తున పెంచాలన్నారు. డా॥ దేశముఖ్ వనమహోత్సవం, ప్రజా కార్యక్రమం అన్నారు.

వెండిబంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

పెద్దంబర్ బజార్, ఫోన్ నెం -489

హైదరాబాదు, జులై 2

బంగారం	118-75
అశోక్ చిప్పలు	119-25
సవరను	79-00
వెండి 100 తు.	199-0
చిల్లర తు 1	1-97

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్,

ఫోన్ 4412.

హైదరాబాద్, జులై 2

పట్టి	ఎక్కడంపిన	120 శేర్లకై
దొడ్డువియ్యం	59-0-0	61-0-0
నెలబిర్లు కొ॥	62-0-0	63-8-0
సాంబర్లు పా॥	75-0-0	76-0-0
కొత్తసాంబార్లు	68-0-0	78-8-0
నూకలు	34-0-0	45-0-0
వరంగల్ సాం॥ పా॥	78-0-0	81-0-0
కందులుపెద్దవి కొ॥	63-0-0	65-0-0
కందులుచిన్నవి కొ॥	50-0-0	54-0-0
నువులు	59-0-0	56-0-0
పెసరలు కొ॥	46-8-0	47-0-0
బెల్లం	60-0-0	66-0-0
పెసళ్ళు కొ॥	58-0-0	64-0-0
తెల్లజొన్నలు	45-0-0	46-8-0
పచ్చజొన్నలు	38-0-0	39-0-0
పంచదారపాయలు	240-0-0	262-0-0
పసుపు	76-0-0	86-0-0
పుల్లిగడ్డ కొ॥	16-0-0	20-0-0
చింతపండు కొ॥	180-0-0	160-0-0
నల్లపులవలు		40-0-0

బి. ఇ. మొదటి సంవత్సరం పరీక్ష

పాతనిబంధనల క్రింద బి. ఇ. మొదటిసంవత్సరం పరీక్ష ఇచ్చి తప్పిన విద్యార్థులకు 1959 సెప్టెంబరు, 1960 ఏప్రిల్ నెలలో జరుగు పరీక్షలకు మాత్రమే హాజరగుటకు అనుమతిఇవ్వబడుతుందని ఉస్మానియా విశ్వవిద్యాలయం విడుదలచేసిన ఒక ప్రకటనలో తెలుపబడినది. ఆ తరువాత సంబంధిత వారు కొత్త నిబంధనలక్రింద వాలుగవ సంవత్సరాల డిగ్రీ కోర్సు మొదటి సంవత్సరం బి. ఇ. పరీక్షకు హాజరు కావలసివుంటుంది. ఇందులకై అభ్యర్థి కొత్తగా హాజరు చూపనవసరం లేదు. పాతనిబంధనలక్రింద బి. ఇ. మొదటి సంవత్సరం పరీక్ష 1960 ఏప్రిల్ తరువాత మంచి జరుగదు-

తెల్లనువ్వులు	100-0-0	112-0-0
పెద్ద కందిపప్పు	90-0-0	92-0-0
చిన్న కందిపప్పు	82-0-0	84-0-0
పెసరపప్పు	58-8-0	58-0-0
పెసరపప్పు	8 -0-0	90-0-0
మినుపపప్పు	78-0-0	75-0-0
లంకపిండి	68-0-0	69-0-0
12 శేర్ల మణుగు		
అల్లం	17-0-0	18-0-0
యెల్లిగడ్డ	7-8-0	10-8-0
వల్కునూనె		18-14-0
అలుగడ్డలు		1-2-06

కాందిశీక ఆస్తి ఫర్నిచర్ బ్రహ్మాండమైన వేలం

భారతప్రభుత్వ పునరావాసశాఖ ఉత్తర్వు ద్వారా

భారతప్రభుత్వ పునరావాసశాఖ మేనేజింగ్ ఆఫీసర్ (సర్దార్ మంజిల్, ఎ. సి. గార్డ్స్, హైదరాబాద్) 5-7-1959 తేది ఉదయం 8 గంటలకు ఎ. సి. గార్డ్స్‌లో లక్డీకపూల్‌కు సమీపంలో గల ముంతాజ్ మెన్షన్ వెనుకఉన్న బహిరంగస్థలంలో మోడరన్ ప్రభుత్వ మరియు పబ్లిక్ ఆక్షనర్ల ద్వారా సోఫాసెట్లు, కుర్చీలు, బల్లలు, మంచాలు, పరుపులు, అలమారీలు, బీరువాలు, ఎలక్ట్రిక్ ఫ్యాన్లు, ట్రంకులు, వంటపాత్రలు మున్నగు కాందిశీక ఆస్తిని వేలంద్వారా విక్రయిస్తారు. శ్రద్ధగలవారు జులై 3. 4 తేదీలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకూ వాటిని చూడవచ్చును.

ఇతర వివరాలను

1. మేనేజింగ్ ఆఫీసర్, స్వాధీనపర్చుకోబడిన ఆస్తులు ఎ సి. గార్డ్స్, హైదరాబాద్, ఫోన్ నెం. 3103.

2. మోడరన్ ప్రభుత్వ మరియు పబ్లిక్ ఆక్షనీర్స్ మాలకుంట రోడ్ హైదరాబాద్. ఫోన్: నెం. 5837 ల నుండి పొందవచ్చు

ది ఉస్మాన్ షాహి మిల్స్ లిమిటెడ్.

హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్)

1956 కంపెనీల చట్టపు 412 [2] సెక్షన్ ప్రకారము ఉస్మాన్ షాహి మిల్స్ లిమిటెడ్ సభ్యులకు ఇందుమూలమున తెలియజేయునది యేమనగా బోర్డు సమావేశములకు హాజరగుటకుగాను దెల్లింపబడు అల వెన్నులో మార్పుకొరకు 1956 చట్టపు 310 సెక్షను వనుసరించి కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు పంపించబడుచున్నది డైరెక్టర్లచే పొందబడుచున్న సరైన ఖర్చులకు బదులు డైరెక్టర్ల నివాసస్థలము నుండి బోర్డు సమావేశము జరుపు స్థలమునకు విమాన ప్రయాణపు సింగిల్ చార్జీకి-3 పర్యాయములు లెక్కించబడును,

ది ఉస్మాన్‌షాహిమిల్స్ లిమిటెడ్ తరపున

సెక్రెటరీ.

నేడే సంయుక్త 100 వ రోజు

కనిపించు కబురు నెం-1



ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు వారి

జాలరికం లారా చూడండి

నాగేశ్వరరావు, జమున, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, సి.ఎస్.ఆర్, గిరిజ.

50 వ రోజు

కమల్ హైదరాబాద్. & రాజేశ్వర్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.

నేడు 3 ఆటలు :- 3-15, 6-00 మరియు 9-30.

5-7-59 (ఆదివారం) కమల్ టాకీసులో సంయుక్త శత దినోత్సవము జరుగును.

నవయుగ రిలీజ్.

(Nima)

Edited Printed andpublished by N.NaReddy M. A. for the Golkonda PublicatiorothamLtd.atthe Golkonda Press Hyderabad A.P.